R. No. M. 3152.

12 పేజీలు అర్ధణా

ప్రతి గ్రామం పత్రికల్తో నిండాలె. ప్రతిఒక్కరు చదువు కోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నం బెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3

పల్లెల్లో ప్రకటన లందిం చాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 25—6—37 | సంచిక 26

## రాజీనామా లేక బర్తరఫా?

### రాజప్రతినిధి ప్రకటన

#### గవర్నరు - రాష్ట్రనాయకులు

కాంగ్రెసుపార్టీ మెజారిటీగావచ్చి మంత్రిపదవులను నిరాకరించిన ఆరు రాష్ట్రములలో కొంత కాలమునుండియు వాదోపవాదములకు కారణము లగుచున్న విషయములు ఆరాష్ట్రీయ గవర్నరును మెజారిటీపార్టీ నాయకుడు కలసి చర్చించి పరిష్కరింపదగిన విషయములై యున్నవి. జనసామాన్యముయొక్కయు, సాధారణ ఓటర్ల యొక్కయు లాభమునకుగాను నేను యీ రెండు పార్టీలలోని స్థితిగతులను స్పష్టముచేయుట అవసరమని తలంచుచున్నాను. ఇపుడు నేను చెప్పు అభిప్రాయము గవర్నరులయొక్కయు, ఇండియామంత్రియొక్కయు అభిప్రాయము కూడనై యున్నది.

#### వాగ్దానములు అనవసరములు.

గవర్నరులు కొన్ని వాగ్దానములు యిచ్చినగాని మంత్రిపదవులను అంగీకరించుట వివేకమార్గము కాదని రాష్ట్రములలో మెజారిటీల ఒకగొప్ప రాజకీయపక్షము తలచెను. రాజ్యాంగవిధానము బాగుగా జరుగుటకు ఈ వాగ్దానములు అవసరములు కావని మూడు నెలల అనుభవమువలన (ఈ అనుభవము స్వల్పమే నమకొనుడు) స్పష్టమైనది. ప్రతి రాష్ట్రములోను ఉన్నతోద్యోగులు తమకు తోడ్పడుదురని మంత్రులకు అనుభవమువలన తెలిసినది. గవర్నరులుకూడ తమకు అన్నివిధముల తోడ్పడెదరనియు, వారిలో నమ్మకముంచ్చునయు ఈ మూడు మాసములలో అనుభవమువలన స్పష్టమైనది. తమకొసంగబడిన ప్రత్యేకాధికారముల వాడ్కయుంచి గవర్నరులు మంత్రులదైనందిన వ్యవహారములలో జోక్యము కలిగించుకొందురను సంశయములుకూడ ఈ మూడుమాసములలో సంపూర్ణముగా తొలగినవి.

#### పార్లమెంటు ఉద్దేశము.

ఇండియా చట్టమును, ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షను పార్లమెంటువారిచే ఆమోదింపబడియున్నవి. ఈ రెండును కలిసి పార్లమెంటు యిచ్చిన ఉత్తరువులయొక్క అభిప్రాయమును స్పష్టము చేయుచున్నవి. రాష్ట్రీయ స్వపరిపాలనమునకు సంబంధించిన విషయము లన్నిటియందును మైనారిటీలు, సర్వీసులు కలుపుకొని సాధారణముగా గవర్నరు మంత్రులసలహా ననుసరించి నడుచుచుండు ననియు, సదరు మంత్రులు పార్లమెంటుకుగాక రాష్ట్రీయ శాసనసభలకు బాధ్యులుగా నుందురనియు, ఇండియాశాసనము, ఇన్‌స్ట్రుమెంటు ఆఫ్ ఇన్‌స్ట్రక్షను స్పష్టముచేయుచున్నది.



## ఇదేనా సఖ్యమార్గము?



"వియ్యమునకు నెయ్యమునకు కయ్యమునకు సమతవలయు"

ప్రభుత్వహృదయం మారితే మేం సఖ్యానికి సిద్ధంగానే ఉన్నామని గాంధిమహాత్ముడు చేతులు చాపుతుంటే? హిందూదేశాన్నంతా తన భుజస్కంధాలమీద మోసే ఇండియామంత్రి జట్లండుప్రభువు ఫెయిజ్ పూరు కాంగ్రెసు తీర్మానాన్ని దెప్పుతూ చేతులు ముంచుకు, ముఖం వెనక్కు తిప్పుతున్నాడు.

—ఇదేనా సఖ్య మార్గము?

#### గవర్నరుల ప్రత్యేక బాధ్యతలు.

కొన్ని ప్రత్యేక విషయములందు మాత్రము యిందు భిన్నముగా జరుగును. కొన్నివిషయములలో గవర్నరుకు ప్రత్యేకబాధ్యతలు కలవు. వీనిలో ముఖ్యమైనవి రాష్ట్రముయొక్క శాంతి, భద్రతకు విఘాతము కలుగునపుడు అమలుచేయబడతగిన ప్రత్యేక బాధ్యత, మైనారిటీల క్షేమమును రక్షించు బాధ్యత మరియొకటి, ఉద్యోగియుల యొక్కయు వారి ఆశ్రితుల యొక్కయు క్షేమమును, హక్కులను రక్షించు బాధ్యత మూడవది. వీనిలో నేబాధ్యతయు తేలికగాగాని అనాలోచితముగాగాని గవర్నరుపై యుంచబడి యుండలేదు. ఆయా తరగతులవారు కోరిన కోర్కెల ననుసరించియే పార్లమెంటువారు ఈ ప్రత్యేకబాధ్యతలను గవర్నరుల కొసంగిరి. శాంతి యిష్టము వచ్చినపుడెల్ల రాష్ట్రపరిపాలనమునందు జోక్యము కలిగించుకొనుటకు గవర్నరులు అధికారము కలదను వాదమునకు ఆధారమేమియును లేదు. గవర్నరుకు ఎంతవరకు ప్రత్యేక బాధ్యత యుండదగునో అంతవరకే అట్టి బాధ్యత యొసంగబడెను గాని అంతకు మించి యొసంగబడలేదు. ఈబాధ్యతలు చాల పరిమితములు. ఈ పరిమిత బాధ్యతలలోకూడ గవర్నరు తన మంత్రుల అంగీకారమును పొందుటకు కోరుచుండును. మంత్రుల బాధ్యతలకు సంబంధించిన విషయములలో మంత్రుల సలహా గవర్నరుకు యిష్టము కాకపోయినను గవర్నరుకు మంత్రుల సలహా నంగీకరింపక తప్పదు. గవర్నరులకు యిట్టి అధికారము లుండుటవలన యిబ్బంది కలుగుననుమాట నిజము కాదని ఈమూడుమాసముల అనుభవము వలన స్పష్టమగుచున్నది. ప్రత్యేక బాధ్యతలతో సంఘర్షణగాని, యిబ్బందిగాని యింతవరకు కలిగియుండలేదని నేను చెప్పుమాట నిజమని తలచుచున్నాను. శాసనము నేర్పరచుటలో పార్లమెంటువారికిగల ఉద్దేశ్యములను నేను స్పష్టముగా తెలిపితినని తలంచుచున్నాను. పరిపాలనా భారము మంత్రులమీద పెట్టబడినది. ఎంతవరకు అవసరమో అంతవరకుమాత్రమే గవర్నరుకు ప్రత్యేకాధికారములొసంగబడినవి. గవర్నరు తన వ్యక్తిపరముగ చెలాయించదగిన అధికారములలో తప్ప, మంత్రులపరము చేయబడిన అధికారముల విషయమై గవర్నరు జోక్యము కలిగించుకొన వీలులేదని నేను సూచించితినో యుంటిని.

#### భేదాభిప్రాయము కలిగినపుడు

మంత్రులబాధ్యతల విషయమునను, గవర్నరుల ప్రత్యేక బాధ్యతల విషయమునకూడ మంత్రులు గవర్నరులకు సలహానొసంగ దగుదురని నేనింతకుకే చెప్పియుంటిని. ప్రత్యేక బాధ్యతల విషయమునగాని, ప్రత్యేకబాధ్యతకు సంబంధించని విషయములలోగాని మంత్రులిచ్చు సలహాను మంత్రులు శాసనసభకు బాధ్యులు. తన స్వబుద్ధి ననుసరించి చేయదగిన విషయములలోగాక అన్యము

దీనితోటను 8 వ పేజీలో చూడుడు.

# జమీందారీపద్ధతి రద్దుకావలెను

## జిల్లాబోర్డులు తీసివేసి తాలూకాబోర్డులు పెట్టవలెను.

### కార్మిక కర్షక సంఘములను కాంగ్రెసుశాఖ సంఘములతో తుల్యమైనవిగనే భావించవలెను

### నేము మనదేశము పాశ్చాత్యుల వస్తువిక్రయశాలయైనది.

### శ్రీయుత గొట్టిపాటి బ్రహ్మయ్య చౌదరిగారు.

20 వతేది సంచికలలో జరిగిన 16 వ ఆంధ్ర రాష్ట్రీయమహాసభకు అధ్యక్షతవహించిన శ్రీయుత గొట్టిపాటి బ్రహ్మయ్య చౌదరిగారు యిచ్చిన అధ్యక్షోపన్యాసములోని భాగములు.

#### నిర్మాణకార్యక్రమము

ఇప్పటికాంగ్రెసుకు వ్యతిరేకముగ వర్తించు వలసినది మండలాధిపతులకు ఉత్తరువులుమ జారీ అయినట్లు తెలియుచున్నది. రాష్ట్రమునగల ధనాఢ్యులనెల్ల చేరదీసి కాంగ్రెసునకు వ్యతిరేకమగు కొకపక్షమును కేవదీయ, ఇటీలో కొందరితో రహస్యాలోచన చేయుచున్నట్లు తెలియుచున్నది. కావ కాంగ్రెసువారు అప్రమత్తతో నుండుట ఉ ర. నిర్మాణకార్యక్రమమునకు ప్రాముఖ్యతనిచ్చి సర్వశక్తులు వినియోగించి నిర్వహించవలయును.

#### ఖద్దరు

రూపాయిఖద్దరువిలువలో ప్రత్తిపండించువానికి రు 0-3-9, గింజలు దీయువానికి 0-0-6, ఏకులు చేయువానికి 0-1-9, నూలుతీయువానికి 0-3-9; నేతవానికి 0-4-9, చాకలవానికి 0-0-6, వర్తకు నకు 0-1-0 మట్టుచున్నది. కావ రాట్నపు పరిశ్రమనుగూర్చి కృషిచేసిన మనదేశ నిరుద్యోగసమస్యను చాలవరకు పరిష్కరించవచ్చును.

#### హరిజనసమస్య

నిర్మాణ కార్యక్రమంలో ఖద్దరు తరువాత ముఖ్యసమస్య అస్పృశ్యతానివారణ ఈఅస్పృశ్యత ఉన్నంతవరకు దేశమునకు మోక్షములేదు.

#### హిందూ మహమ్మదీయ సమస్య.

కాంగ్రెసువారు గవర్నరును మంత్రిపదవులకై అధమవాస్తవడిగిన అల్పసంఖ్యాకుల గతియేమని హిందూదేశ కార్యదర్శిగారు రెచ్చగొట్టుటలో హిందూ మహమ్మదీయు లేకమైనగాని స్వరాజ్యము మనము సంపాదించలేము. అట్టి ఐక్యతకు సమస్టినియోజకవర్గనిర్మాణ మవసరము.

#### మద్యపాన నిషేధము.

ఈమద్యపాన విషయమై ప్రభుత్వనీతి మిగుల గర్హనీయమైనది. తలిదండ్రులను త్రాగించి ఆడబ్బితో బిడ్డలకు చదువుచెప్పుట సంస్తవనీయముకాదు అవులంచంపి చెప్పులు దానముచేసినట్లగును.

#### గ్రామ పరిశ్రమలు.

గ్రామపరిశ్రమ లభివృద్ధిచేత మనదేశము పాశ్చాత్య వస్తువిక్రయశాలయైనది. ఈవ్యాపారమువల్ల మనకోటిమనుండి పాశ్చాత్య దేశములకు ప్రవహించు ధనప్రవాహమాపినగాని దేశపు ఆర్థికసమస్య పూర్తిగ పరిష్కరించ జాలదు.

#### గ్రామసేవకులు

పదిగ్రామములకొక ప్రచారకునికంటున 70 వేల మంది ప్రచారకులను నియమించవలయును. గ్రామములందు నీటిని పురోహితునకు కడ్రంగికి, చాకలికి వాళ్ళికముల నిచ్చువిధమున యీ కాంగ్రెసు ప్రచారకులకు వాళ్ళికములు యేర్పాటు చేయ వలెను.

#### సడమంత్రపు మంత్రులు

వీరు ప్రజలనాకర్షించుటకై వివిధప్రాంతముల పర్యటనచేయుచు ప్రభుత్వపండితమాగధ బృందములలో వీరో వెర్రెమొర్రి పతకములతో గారడీల చేయజూచుచున్నారు. ప్రజలు వీరిమోసములలో బడకుందురుగాక.

#### క్రొత్తపట్టం దౌర్జన్యము

కొత్తపట్టపు దౌర్జన్యము నేటి రాష్ట్రీస్వాతంత్రము ఎటువంటిదో తెలుపుచున్నది. కాసనో ల్లంఘనమువాటి పోలీసురాజ్యమునకును నేటి పాలనకును భేదమేమి.

#### కాంగ్రెసుసంఘాలు

0-4-0 వసూలుచేయని పరిస్థితులు హెచ్చుగ కన్పడుచున్నవి. అందువలన చందా 0-1-0 కు తగ్గించవలెను.

#### కాంగ్రెసు—రైతులు

కొంతమంది కాంగ్రెసుపెద్దలు యీరైతుసంఘములు కాంగ్రెసుపై తిరుగుబాటు సాగించుటకే కర్కశనివనుచున్నారు. వాకు తెలిసినంతవరకును యీసంఘములెల్ల కాంగ్రెసుపెత్తనము నంగీకరించునవే. కార్మిక కర్షక సంఘములెల్ల కాంగ్రెసు శాఖసంఘములతో తుల్యమైనవిగనే భావించి తమబలము నింకను పెంపొందించుకొన గోరుచున్నారు.

#### భూమిశిస్తు-ఋణగ్రస్తత

భూమిపైవచ్చు ఆదాయము రు 250 లకు మించినపుడు క్రమానుగతముగ ఆదాయపుపన్ను విధింపవలెను. మాగాణిసీటి సరఫరాపై ఎక రు 18, 21 వడ్డీగిట్టునట్లుగాక 6 వంతునమాత్రమే నీటి తీరువ విధింపబడలవయును.

రైతుఆదాయము గోజుకు 0-1-7 లండగా ఋణము 0-2-8 అయియున్నది. ప్రభుత్వము వారు మారిటోరియం ప్రకటించవలెను. బ్యాంకుల ద్వారా కనిసము 40 సుల వాయిదాపై రు 3 ల ఎక్కువకాని వడ్డీలపై అప్పులిప్పించవలెను.

#### జమీందారీపద్ధతి

ప్రభుత్వమువారి అండజూచుకొని యం ది రు 70 వరకు గుంజుచున్నారు. జమీందార్లమధ్య కొదువతి ప్రభుత్వము- రైతుమధ్య వుండరాదు.

నిద్యా శాఖాధికారి కాష్ట్రికిచ్చుండిగా నుండ వచ్చును. పాఠకపుస్తకముల నిర్ణయము పుస్తక ములయొక్క ఉత్కృష్టతపట్టి గాక పుస్తక ముల పొందదాని తమపార్టీకట్టి ఉపకారము జేసిరి, అందుకు తగినట్లుగా మట్టుచెప్పనలసిన పాఠ్యపుస్తకములను ఈద్వారా మట్టుచెప్పనుకదా యనెడి ఆలోచనలోపే జరుగుచున్నది. ఈపుస్తక ముల నిర్ణయము ఒకవ్యాపారమైనది. దీనిని తుదముట్టించి ప్రస్తుత కాలపరిస్థితుల కనుగుణ మైన మేలుతరగతి పుస్తకములను వ్రాయించి పాఠ్యపుస్తకములుగను లైబ్రరీ పుస్తకములుగను నిర్ణయించుటకు తగిన యేర్పాట్లును కారలసి యున్నవి.

భూమిశిస్తు తగ్గింపు, మద్యపాన నిషేధము వలన తగ్గుఆదాయమును పూడ్చుటకు రు 200 లకు పైబడ్డ వుద్యోగులజీతములు తగ్గగలెను. ఇక్కడం టాక్సులలో కొంతభాగము భారత ప్రభుత్వము నుండి రాష్ట్రీప్రభుత్వములు తీసుకొనవలెను. గుర్రపుపందెములు, క్లబ్బులపై హెచ్చుపన్ను చేయవలెను. ఉప్పు అగ్గిపెట్టె ఎలక్ట్రిసిటి మొదలైన పరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించి లాభ ములెల్ల రాష్ట్రీయులకే చెందునట్లు చేయవలెను.

#### కడపటిమాట.

మాలో కొందరి ధర్మములను కాంగ్రెసు అంగీకరించనియెడల కాంగ్రెసును వింగింపవద్దు. మనలో మనకెట్టి శత్రుభావములున్నను పరాయివానికి తావివ్వగాదు. గంధర్వులు దుర్యోధనుని నిగ్రహించి నపుడు ధర్మజుడు తనతమ్ములతో "కారవులకును చనకునగల కగవులో వారు నూర్గురు మనము అయిదుగురము. ఇకేలతో వివాదము కల్గినపుడు మనము నూటఅయిదుగురము" అని చెప్పినవాక్య మును మనము దృష్టియందుంచుకొని రాజకీయ రంగమున పనిచేయవలసిన విధియని సవినయముగ మనవి చేయుచున్నాను.

---

# దివ్యదృష్టి

ముందు జరుగబోవు సంగతులను గూర్చిన లక్షోటాప్రశ్నలకు సరియైన జవాబులను అత్యద్భుతముగా దెల్పుదుము.

5 ప్రశ్నలకు, రూ 1—4—0. 12 ప్రశ్నలకు రూ 2—4—0.

సమస్త వ్యాధులనుండి విముక్తులగుటకు, సర్వగ్రహ మహామంత్ర యంత్రములను పంపుదుము.

యంత్రము 1-కి రూ 5—0—0.

గృహములు, పశువులు, మున్నగువాని యందలి వాస్తు భూగర్భ శల్యాది దోషములు, గ్రహపీడాదుల బాధలు తొలగి సుఖించుటకు, అష్టదిక్బంధన మహామంత్రయంత్రములను రియా రొనరించి పంపుదుము.

యంత్రము 1-కి రూ 10—0—0,

మతియు, వ్యాయామము సకలవిషయములకును మహామంత్ర శాస్త్రసిద్ధ జపహోమ భూతాది కియలు గావింపబడిన మంత్ర యంత్రములను తాయెత్తులను పంపుదుము.

అడ్రస్:—

"మాంత్రిక చక్రవర్తి"

ప్రొఫెసర్ అంజక్ గారు,

మెస్మరిస్టు అండ్ అక్కల్టిస్టు.

నెల్లూరు.

## ఆంధ్రులకు విజ్ఞప్తి.

శ. సుబ్బారావుగారు

మనదగుచు అక్షరములు అనుభవముతో వ్రాసి పంపుచు తగుసూచనములతోపాటు వివరములు గావింప కోరిక.

ఆంధ్రదేశమంతా వసించిన విద్యావ్యాప్తికి 1928 మండియం చేసి బాక్స్‌కొలరియం నిర్వహణ కొంతకాలచేస్తున్నానని చెప్పగలను. యిప్పుడు దొరికిన వ్యాపకముతో 7-12-26 న హిందూ స్థాన్ పబ్లిషింగు కంపెనీ లిమిటెడ్ అనుపేర పబ్లిషింగు కంపెనీద్వారా ఆంధ్రమహాజనానికి, పాఠశాల ప్రయోజనాలు విరివిగా ప్రసరిస్తూ వసించిన విద్యావ్యాపకమునకు కృషిచేయుటకొరకు పట్టుదలతో ఏడాదివరకు ఉచితసేవచేయుటకు వాగ్దానమిచ్చి యీపనికి బూనుకొని పూనుకొన్నాను.

ఈపంపెనీ యిలవరకు 2 పావులా ప్రమురణాలు ఆంధ్రులలోనున్న ఆస్థలములో రూపాయి అర్ధరూపాయి, పావులా, చేద విలువగల గ్రంథములు 4 న్న యిప్పటికి ప్రచురించితిమి.

యీ ప్రచురణల వ్యాపకమునకు వీజన్సీలను ఏర్పాటు చేయుచున్నాను. పత్రికలలో ప్రచురణ చేస్తున్నారు. యీకారణాలవల్ల నుండే చిక్కు లేకుండగా పత్రికలలోని ప్రచురణలకు ప్రచురణ ఖర్చులు అధికంగా నుండును. పుస్తకాల ప్రచురణ కుండేఖర్చులు బాగా తగ్గివున్నాగాని పత్రికలలో ప్రచురించినందువల్ల ఎంతమాత్రం కిట్టుబాటుగా నుండదని చెప్పవచ్చును. వీజన్సీల విషయంలో పుస్తకాలను అమ్ముటకు యింతవరకు అలవడిన వాకబియున్నలేదు. కొత్తవానికి పత్రికలిచ్చి అమ్మించుటలనే పుస్తకాలను అప్పజెప్పుచున్నాను. అందువల్ల అంతగా యింతవరకు జరిగిన పనిని బట్టి తగిన సంతృప్తిలేదు. పుస్తకాలను అమ్ముటకు యితరదేశాలలో ప్రత్యేకవృత్తిగా పెట్టుకొని దానిని అభివృద్ధిలోనికి తెచ్చెదరు. అదేమాదిరిగా మన ఆంధ్రదేశములో తాలూకా కొకరైనా యిది యొక ప్రత్యేకవృత్తిగా గిట్టుబాటుఅగులాగున పని చేయుటకు పూనుకోవలసివుంది. గ్రామాలలో అణా పావులా ప్రచురణలకు చందాదార్లను చేర్పించిన యీపని సులువగును. అందులకే తగు యత్నాలుచేసి యీఫలితం ఏలాగుందునో చూడ దలచితిని.

పత్రికలవారు పుస్తకాలను నిర్మొగమాటంగాను మున్ముందు ప్రచురించుటకి తగుసలహాలుండే రీతిని విమర్శనలను గావించుట అగత్యము. యిటుల పుస్తకాలను శ్రద్ధతో రివ్యూచేయించుటకు మన తెలుగుపత్రికలు యింతవరకు తగిన శ్రద్ధను తీసుకోలేదనే చెప్పాలి. ఇందువల్ల కూడ తగినంత విజ్ఞానప్రచారం సాగుటలేదు.

మరోవిషయం కనబడుతోంది. పుస్తకాలను అమూలాగ్రం చదివి తగువిమర్శలనుచేసేవారు బహుతక్కువ. చదవకుండా ఏదో యిటు అటు తిరగవేసి అచ్చేసి యిచేసి పుస్తకం అనేవారే ఎక్కువగా వున్నారు. యీలాంటివారిని చేసిన విమర్శ వ్రాసియిచ్చేయండని కోరగా అసలకే పూనుకోలేదున్నారు. ఒకరిలో ఒకరు డాక్టరుళ్ళోగారు రాజకీయ [illegible] గారు వ్రాసియిచ్చిన "The [illegible] of the world" (ప్రపంచంలోని అన్ని రాజ్యాంగవిధానములు) అనే [illegible] వ్రాసి యిచ్చినందులకు [illegible]

నన్ను చాలామంది అడిగిరి. అడుగుతున్నారు. నన్నడిగినా యీపబ్లిషింగుకంపెనీవారి నిన్నీ అడుగుతున్నారు. దీనికి పరిహారమిచ్చుటకే కాదు యీ విజ్ఞప్తిని ప్రాయవలసివచ్చింది. చేసేపనిలో వ్రాసేవాడినను శ్రీ డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారి పుస్తకములపై నిలుచు, ఉత్తరహిందూస్థానములనుండి అడ్డర్లు బాగానేవచ్చుచున్నవి. యింకా తగినంత ప్రచురణచేయలేకపోతిమి. చేసినదో ఇంకా హెచ్చువ్యాప్తి ఉత్తరహిందూస్థానములో నుండునట్లు కనబడుచున్నది. విదేశములలోని వ్యాపకమునకు కూడ తగిన ఏర్పాట్లు యిప్పుడిపుడే చేయుచున్నాము. వీటన్నిటి విమర్శనుచేసినను ముందుగా పంక్తి పందర్భాలను తెలుసుకొనినప్పుడు విమర్శలను గావించినచో నిర్మాణకార్య మభివృద్ధిలోని రాగలదు.

తెలుగుపుస్తకాలకన్న ఆంగ్లగ్రంథములకే ఖర్చు హెచ్చుగానున్నట్లు కనబడుచున్నది. యిందులకు గల కారణాలు అన్వేషించాలి.

## పులుల పెండ్లి

డైరెక్టరుగారింట్లో ఒక పెద్ద అడుపులికి, ఒక మొగపెద్దపులికి 150 పౌనులు ఖర్చుపెట్టి వివాహంచేశారు. ఆడపెద్దపులి ప్రీతిని పొందుటకు మొగపులినిగూడా కొనిరి.

## భారతీయ ఆరోగ్యవిధులు

### అభరణములు

పి. సుబ్రహ్మణ్యశాస్త్రులు.
(హిందీ పూర్వోద్యోగకారక.)

శరీరమందు అనుదైన అభరణములు ధరించడలచుకొనిన, స్వర్ణాభరణములు చాల మంచివి. వీని వలన కుంది, కేశకాంతి, ఆరోగ్యము, సంతోషము కలుగును.

రత్నాభరణములు అన్నిటికంటె శ్రేష్ఠమైనవి. వీటిని ధరించిన శీఘ్రకోపముకూడ పోవునని నున్నది. ఇది చాల ఆమోద్యమైనది. గనుక ధరించుటలేకాని తదితరులు వీనిని ధరించుటాలగు. దీనివెనుకటిదేమి వీటిధారణములవల్ల ధరించుచుండగనుటలో ఆరోగ్యకేమియునులేదు. రత్నములయొక్కయు మూలికలయొక్కయు ప్రభావములనుగూర్చి శాస్త్రమునందు విపులముగా చెప్పబడియున్నది. మూలికల ప్రభావములను మనము శాంతివరకు ప్రత్యక్షముగానె యెరిగియున్నాము. ఈ రత్నములకును ఈమూలికలకును సూర్యచంద్రాది గ్రహములకును సంబంధముండుటచే గ్రహములవలన మనశరీరమునకు కలుగు బాధలను వీటి సహాయముచే తొలగించుకొనవలము. వీటిని ధరించుటకు ప్రస్తుతము అనవసరము అ్రసాపంగికమును అగును.

రత్నాభరణ ధారణముచే గ్రహదోషము దుస్వప్నము, దరిద్రత వశించును శరీరమునకు పుష్టిని కలిగించును. ఎల్లప్పుడును ప్రభావముగల ఓషధులు, గోరోచనము, అవాక, కొత్తగ్రహ్మ ములు, పుష్పనూలము, రత్నాభరణములు మొదలగు మంగళకరమైన వస్తువులను ధరించుట ఆయుష్కరమగును, రక్షోఘ్నముగును, క్రూరస్వప్న, ఈతిబాధలను పోగొట్టునదిగను శుభకరముగను ఉండును.

### శుభకరమైన వస్తువులు

బ్రాహ్మణుడు, గోవు, అగ్ని, బంగారు, వేయి, నూర్యుడు, రాజు, స్త్రీ అను యీయెనిమిదియు మంగళకరమైనవి. వీనికి ధోషకాలము లందు వీనిని దర్శించుట మంచిది.

ధోషములకు భయమును ధోషశాంతిగా మనము చేయులను ధరించిన యెడల మానవులకు ధోషములు కలిగినను. వీర్యవృద్ధి గలుగును. కండ్లకు మంచిది. ఆయుస్సు వృద్ధియగును.

### మానవులకి స్వభావముగాగలుగు దోషములు.

ఆకలి, దప్పి, నిద్ర, మైథునము ఈనాలుగును నిత్యమును మానవునికి కలుగు స్వాభావిక వాంఛలు.

వీనిని దొప్పడిను నిరోధించరాదు. నిరోధించిన కలుగు దుష్ఫలములు ఈక్రింద వివరించబడును.

ఆకలిని నిరోధించుటచే ఒడలు నొప్పులు, అనుచి, బడలిక, కునికిపాటు, చేత్రిదార్బల్యము, రసాదిధాతువులు తుప్పిక్రింబట్టు, బలహీనము అనువి కలుగును. కట్టెపుల్లలు చేనియెండల అగ్ని యెట్లురగులుచున్నను అరిసోవునో అట్లే ఆకలియైనపుడు ఆహారముతినియెడల జఠరాగ్ని ప్రజ్వరిల్లక మందగించిపోవును. జఠరాగ్ని ప్రజ్వరిల్లి ఆహారమును పచనముచేయుచుండును. వైశ్వానికి ఆహారముచేసిన్నపుడు దోషములను పచనముచేయును. లవణము తీసి చిపాయినయెడల ధాతువులను పచనముచేయుచున్న. ధాతువులు తీసించిన ప్రాణములనే హరించును. కావున ఆకలిని నిరోధించరాదు.

దప్పిని నిరోధించుటవలన గొంతు, నోరు, ఎండుట, చెవులు వినబడకపోవుట రక్తముకోపించుట, గుండెకొప్పి ఇవి కలుగును. విద్రాదినిరోధమువలన ఆవలింతలు, తలకండ్లు, ఇవి బరువుగా నుండుట, ఒడలునొప్పులు, కునికిపాటు అజీర్ణము ఇవి గలుగును.

మైథునమును నిరోధించిన స్వప్నస్ఖలనము వగైరాలు కలుగును. అయితే యిది మైథునిచప్పటలు మొదలగు కోరికలవలె బయ్యించినప్పటినుండియు నుండక మానవునికి యౌవనవయస్సునుండి మాత్రమే కలుగుచుండును. అంతేగాకుండా మైథుని పలెనే దీనిని నిరోధించగూడదని పలుమారు అనుభవించిన దేహాదార్ఢ్యమునకును ఓజోవృద్ధికిని మానవుని ఆయువును తగ్గించుటచే జీవితము వృద్ధియగుటయేగాక పరమే గలుగును కావ దీనివిషయమై శాస్త్రమునందు చెప్పిన యితరవిధులమగనుంచి మిళితముగా వానరించవలయును.

## జర్మనీలో నాయకులపేర్లను శిశువులకు పెట్టనూడదు.

జర్మనీలో నాయకులు హిట్లరు, గోరింగు, గోబెల్సు మొదలగువారి పేర్లను ఎవరికిని పెట్టకుండని జర్మనీ ప్రభుత్వమువారొక ఉత్తర్వు గావించిరి.

## ఇండియాలో మ్యూజియంలు.


35 కోట్లమంది యీదేశంలో 105 మ్యూజియంలు మాత్రమేనవట. కాని 7 కోట్లు ప్రజలుండే బ్రిటన్‌లో 1600 మ్యూజియంలు కలవు. ఇండియాలో మ్యూజియములకు వెళ్ళువారు చాలతక్కువ. పెద్దవగుచున్న 87 లలో 15 వగునులలో మ్యూజియంయేవుండవు. ఈ మ్యూజియములకు అసలు తేరకే లేదు. ఇండియాకు మొత్తం ఎనిమిది మ్యూజియములకు మాత్రమే కర్చుపెట్టుచున్నారు. ప్రపంచంలో వానికి కలవున్నటిలో మనదేశంలోనికి పోల్చి మైన ప్రవ్యరోమాణాలు లేవు.


## నకలు మంచుల చూచి మోసపోకుము

40 సంలుగా ప్రఖ్యాతిజెందినది. కేవలము బాధసాధని.

# అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.




తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, వార్ధక్యపు నొప్పుల బాధలను పోగొట్టును, వెలాకిలను దేహమును, రోమపూర్తిగా, నిద్దును [illegible] తొలగించును.

అమృతాంజన లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

# కర్షకమహర్షి శ్రీ వ్యవరపు రెడ్డి అప్పలనాయుడుగారు

## శ్రీవారి దివ్యగ్రంథ ప్రశంసా సంగ్రహము

వేరి రాము కవిగారు.

మా జమీన్ రైతు పత్రికాపాఠక మహాశయులకు విన్నవింపము లతో చిన్నవిన్నపముతోడి పొచ్చరిక.

ఉ॥ ఎప్పుడు భూమ్యుపై జనుదెంచెనిందు
లోకులు వా గణింపనై
రప్పుడి పుట్టినంగ్రు కవు; లాది
యుగంబున వాడయేల వా
చొప్పు యువార్యమై ప్రకృతి
మాత్రములం గొకమాత్రమాత్రమై
యిప్పుడు గానవచ్చెడి వచేకవిధంబుల
నుర్వి వెల్లెడన్॥

లే॥ రాజు కాసవ మాతని రాజ్యసంద
పిల్లు నొకభంగి వాతండు చెల్లు దనక
గవివని కాసనంబు లోకమున
జాలకాల మెల్లెడలందును గ్రాలుచుండు
(శ్రీకృష్ణభర్మవిజయము ప్రథమభాగము)

కవులు లోకపూజ్యులు; యశఃకాయులు; జగద్గురుమాన్యులు; కవితా వైభవము సర్వులకును అలవడుబట్టిదికాదు; ఆవైగరమున ప్రతిష్ఠింపబడిన వాడు కేవలము సర్వలోకాతీతిక్షిజ్ఞావ లేశోమయ మూర్తి, అతడే భూమికును, వేకమునకును, లోక మునకును ప్రాణము. కాని

చ॥ కవియను పేరు పెట్టికొనఁగల్గినమాత్రన పాల
దర్థగా
రుము విశాలభావము నిరంతర సారవిమర్శ
శక్తివై
భవమును మార్గభూతవమధంగురదీక్షయు శై
లియందు మా
ర్దవమును వేలవ్వ మతిచిత్రజ్ఞతయుఁ
గనుపట్టవేనియుఁ

[శ్రీకృష్ణభర్మవిజయము]

అనఁట్లు మార్కొనుండలమును గవులుకారు. మొత్తముమీద మన ఆంధ్రమండలమున లేక యావద్భారతవర్షమున, లేక సకలప్రపంచమున, వీకొలదిమందియో కవులుగలరు. అకొలదిమందిలో జేరిన ఒకమహామహుని, నిగూఢజీవిని, సకలప్రపంచసేవా నిష్ఠాగరిష్ఠ విశాలబుద్ధిసాగరుని మా జమీన్ రైతు పత్రికా పాఠకమహాశయులకు పరిచితునిజేయుటయే వా యీవ్యాసముయొక్క పరమోద్దేశము.

నేమ శ్రీసత్యవారాయణస్వామి ప్రభావమును చిన్న ఆంధ్రపద్యకావ్యమును శ్రీ భ్రమరాంబా మాహాత్మ్యమను సంస్కృతగ్రంథమును రచించి వాని వచ్చజేయించుప్రయత్నమున జేశాటనము జేయుచు పార్వతీపురమువచ్చి అచ్చటినుండి సుప్ర సిద్ధ బ్రాహ్మణప్రంగవులును, సదాచారసంపన్నులును అగు బ్రహ్మశ్రీ ఆదిభట్ల అచ్యుత రామశర్మ గారి దర్శనమునకై కాశిచవస వచ్చినది. (ఈ గ్రామము పార్వతీపురమునకు దూర్పున 12 మైళ్ళ దూరములోనున్నది) శ్రీశర్మగారు సన్మానరించిరి. వారికి వా గ్రంథములను అంపించి అచ్చు వేయించుటకు కేమైనను ధనసాహాయ్యమును గోరుచు ప్రశంసాపత్రమున కవిగారి ప్రార్థనమును వ్రాసిచ్చిరి. మా ప్రతినిధులలో శ్రీశర్మగారు తామే మధ్యవే వ్రాసిచ్చికొని అత్యుత్సాహముతో బరించుచున్న శ్రీకృష్ణభర్మ విజయగ్రంథము మొదటిభాగమును వాకు అంపించి తత్కర్తను వేనోళ్లను గొనియాడిరి వేవా గ్రంథరాజమును గురి విమర్శదృష్టితో బరిశీలించి అత్యాశ్చర్యమునుబొంది ఇట్టి యుత్తమోత్తమ గ్రంథరాజము ఆంధ్రమండలమున వేదుద్భవించుట కమితానందమును బొందితిని. ఆగ్రంథమున బరించినది మొదలు వేనొక కవి మనొవాటమును వా గ్రంథము లచ్చువేయించు ప్రయత్నమునకును పిరు వహించితిని. పిమ్మట శ్రీ శర్మగారిని వీడికొని వారంపించిన బహుమన్నింపాయ మున దోవజేసికొని కాకినాడ దక్షిణముగా మైల్స్నరమూరమున ప్రవహించుచున్న వాగావళీ నదిని దాటి దాని దక్షిణతీరమున మిలమిలలాడు చున్న అంటుమావిడితోటలో ప్రవేశించి అందొక్కచోనొక్క భూరిపుటీరమున గొందఱు బిడ్డా నువులతో సంభాషించుచున్న ఒక మహావ్యక్తిని దర్శించితిని. ఆమహావ్యక్తియు మా పాఠకమహాశయులకు బరిచితునిజేయ నున్న కర్షకమహర్షి "అమృత కవితాబ్ధి" "సర్వజ్ఞ కవిశేఖర" "సాహిత్య సరస్వతీ" త్యాది బిరుదములను సన్మానములను వర్జించి, సకలలోకశ్రేయస్సునకై తా యావచ్ఛక్తులు ధారబోయ నుండెంపుచు, కవితా సమాధియోగమున సర్వలోకములను గరతలామలక ములవలె దర్శించుచు వానందింపుచుండు మహా కవి శిరోమణి.

మొన్నటి వైశాఖామావాస్యనాడే శ్రీవారి వర్ధనభాగ్యము వాకు లభించుట, వన్నఁజూచి చిరపరిచితునివలె వాదరించి, సగౌరవంబుగ సంభా షించి ఈమధ్యఁ దాను రచించిన "శ్రీకృష్ణభర్మ విజయ"మను నుద్గ్రంథమును వాకుజూపించి తప్పులు సవరింపుఁడని గోరిరి. వేనెక్కడ? శ్రీ వారి సర్వోత్తమగ్రంథరాజమెక్కడ? వానికేమి కాని శ్రీవారి గోష్ఠిలోఁ దదుద్గ్రంథపఠనభాగ్య మును వాకు లభించుటకు వేనెంతయుఁ బబ్బుచు వారము దినములు శ్రీవారి అతిథినైయుంటిని. కావున శ్రీవారినిగూర్చియు తద్గ్రంథరాజమును గూర్చియు వా యభిప్రాయమును మా పత్రికా పాఠకమహాశయులకు నివేదించికొనుచున్నాఁడను

శ్రీకర్షకమహర్షివారు సుప్రసిద్ధమయిన వెలమ వాయఁదుకులంబునకు జెందిన మహాపురుషులు. వీరి యింటిపేరు ద్వారపుకొడ్డివారు. వీరి అసలు పేరు అప్పలవాయఁదుగారు. కాని కర్షకమహర్షి యని పలువురు పిల్చికొనుచుందురు. ఈప్రాంతము లోని వీరి కులములోని ప్రముఖులు వీరికి అన్ని బిరుదములతోపాటు ఈ"కర్షకమహర్షి" బిరుద మును వీరికి సన్మానించిరి. వీరన్ని బిరుదములతో దీవిని విసర్జించిరి. కాని జనులు తలచుచుగా వీరి నిప్పే బిలుతురు. వాగావళీనదికి దక్షిణమున అర మైలు దూరమున వీరి నివాసమునకు నోచికొన్న "బొత్తూరు" అనుది ఒకచిన్నగ్రామము. అచ్చట వీరికుటుంబమువారును దిక్కువారును గలరు. వాయంది కులమనుకొల్ల ాటియని చేరుగ బడి పాపివాయుఁదుగారు వీరి కులం. కులమునకేగాని సకలమానవకోటికిని వా తేఁ బ్రయత్నించు చుండు వీరు వారి మధ్యమప్రతులు. దీర్ఘకా యులు, తేజశ్శాలులు, కాని రోగగ్రస్తులగుట కలవఁ దేజము కొడి అస్థిపంజరమువలె నున్నారు. ప్రాయము 45 సంవత్సరములు, కాంతి మును, నిర్ద క్ష్యత్వమును, కాలంకమహార ప్రజ్ఞాబలమును, వినయంబును, అపారజ్ఞానమును వీరి జన్మభూమిలు

వేశపు పాదపుద్మంవలన శ్రీకృష్ణభర్మవిజయము "పద్మభర్మవిజయము" అను అముద్రితసంస్కృత గ్రంథములను బడసి అందు గొందఱప్రార్థనమునై వాగ్రంథంబున వాకుకవిత్వమున కుపక్రమించుటయు గాంచి వీరి గురుస్థానములవారు.

కే॥ ఈవెవరు పాలఁబాలక
సీవరయుఁగ నేఁటి కవివి? వినయమొరక నీ
ప్రాబల్యము వా వెంద?
వృథావాదంబునకు దిగకు లెఁగుము నెమ్మిక

లే॥ ఏఁటిపది యని కృతి రచియింపఁదొడఁగ?
నేఁటి నీ యాకుంధార? నీ- వింతలాసు
వంబునకు నైతె? కాకవ్యంబొ?
ప్రజ్ఞపాలుండె నీవు పాహిత్య-శాస్త్రసురుఁడు?॥

ఉ॥ ఇచ్చకువచ్చినట్లు రచియింతురు కావ్యము,
లింక నోరికిఁ
వచ్చినయట్లు తొంటి కవి-వర్యుల దూరుదు
రాకవిత్వమఁ
మెచ్చరు, తమ్మి హృదయులు మెచ్చఁ గరుఁ
కృపిసేతు, కీర్త్యపఁ
బొచ్చుట కాని యొ దొరులు నూడుము
నేఁటికవుల్ సమాదృతిఁ॥

ఉ॥ వేదుకకట్లు మిన్నక కవిత్వము నెప్పుడు
యల్లవోటుఁ
వాదుక యయ్యో నేఁటి కవి-వర్యుల
కిచ్చెయ్యి, వీసమువుట్టి పో
నాదుట కాదు, కాని పర-మార్థము జిక్కఁ నై
దానియందు? మే
ల్దామునె దాన లోకమునకుఁ దమకుఁ?
బనిలేదె వారికిఁ॥

లే॥ అందఱుఁ గవుల్ విమర్శకులైరి సరులు,
కావ్యములు పుట్టగొడుగుల కరణి నెసఁగి
పుట్టుచున్న విపుడు లెక్క-పెట్టరాక,
యేటి-ది యింక ధన్యసా-హిత్యమునకు॥

చే॥ తమ యమోఘకవిత్వామృతము
వృథాప్రశంసలఁ బ్రాలుమాలిన చర్యలఁబడి
గాలికిఁ బిల్కఁగురు నేఁటి కవుల గొంద,
లేలకో వారి యూగాధ? యేమిమేల॥

దీనికొరవ 9 వేజ 3,4 కాలంలో చూడుడు.




DENTAL HOSPITAL
Trunk Road, Nellore.
దంత చికిత్సాలయము
ట్రంకురోడ్డు, నెల్లూరు.

పండ్లు మానవసౌందర్యమునకు ముఖ్యమైనది. కాసశుభ్రముగా నుంచుకొనుడు! పండ్లను పరీక్షించుటకును, శుభ్రపరచుటకును, కొత్త పండ్లుకట్టుటకు, ఏవిధ మైన పల్లినొప్పులను కుదుర్చుటకును ప్రఖ్యాతిచెందినవారు.

సలహాయిచ్చు కాలము:— ఉదయం 7-30 నుండి సా॥ 5-30 వరకు

డాక్టర్ ఎ. తంబూ, పండ్లవైద్యులు.




ఒకసారి పీల్చి చూచినవారందరు సువాసనవ గమనింపుదురు.

# రైతునాయకుని రాకుండా చేయడానికి ప్రకాశంగారి అవాచ్యపు కుట్రలు.

## నియోజకవర్గంలోని అన్ని సంస్థల తీర్మానాల కాలదన్నుట.

కొమ్మారెడ్డికి కల్గిన దురన్యాయం.

విషయం పటేలుకు తెలియకుండా కప్పిపుచ్చుట.

నాగేశ్వరరావుపంతులు భారత శాసనసభకు ఎప్పుడో రాజీనామాయిచ్చారట. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు యీవార్తరాచి ఎవరుగాని ఆలోచనలు చేయడానికి ఏ యవకాశం లేకుండా చేయాలనే కుట్రతో మే 28 తేది పత్రికలో ప్రకటిస్తూ జూన్ 2 తేదిలోగా దరఖాస్తులు కోరాలన్నారు. కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, వెంపటికంటి తిరుమలరావు, దుగ్గిరాల రాఘవచంద్రయ్య చౌదరి, ఆత్మకూరు గోవిందాచార్యులు, 4 గురు మాత్రమే దరఖాస్తులంపారు.

8 తేది వర్కింగుకమిటీ ఒంగోలులో సమావేశమైంది. వచ్చించి తలకాయలు పగులకొట్టుకొని ఓటింగుదాకా తెచ్చారు. 8 మంది సత్యనారాయణమూర్తికి, 6 గురు తిరుమలరావుకు ఓటు చేశారు. ఆ తీర్మానం వెంటనే పటేలుకు పంపవలసియుండగా అట్లుపంపక తిరుమలరావుగారు హాజరుకాని సభ్యులు ముగ్గురు చేవ్రాళ్లు తెచ్చుకోవడానికి అవకాశమిచ్చి పటేలు తీర్మానం అత్యవధిగా ప్రకటింపబడేటట్టుగా 8 తో జాలుజాగుచేసి 11 తేదివాడు ఈ తీర్మానాన్ని పంపుతూ ప్రకాశంపంతులు పటేలుగారికి ప్రత్యేకజాబొకటి వ్రాశాడు. దానిలో చెరి 8 ఓట్లు వచ్చినట్లు ఉదహరిస్తూ, సత్యనారాయణమూర్తిగారికి అనారోగ్యమని, సిమ్లా కొండ లెక్కితే జబ్బుచేస్తుందనే మొదలైన పక్షపాత వాక్యాలతో తిరుమలరావుగారినే పెట్టమని ఘట్టిగా సపోర్టుచేశాడు. సరేనన్నాడు సర్దార్. 16 తేది పత్రికల్లో తిరుమలరావుగారి అభ్యర్థిత్వం ప్రకటింపబడింది. దీన్తో ప్రపంచం పాదలెత్తింది. ఆ నియోజకవర్గంలోని మూడు జిల్లాసంఘాలు, రంగాగారు, మరికొందరు పెద్దలు పటేలుకు టెలిగ్రాములు కొట్టారు. అంతకుముందే జిల్లా కాంగ్రెసు సంఘాలు, రైతుసంఘాలు, రాష్ట్రరైతు సంఘము, యువజనసంఘాలు, సామ్యవాద సంఘాలు, అన్నీ కూడా సత్యనారాయణమూర్తి పేరునే సూచించాయి. తక్కినవారిపేర్లు ఏ సంఘాలు సూచింపలేదు ఒక్క ప్రకాశంగారి కలం పోటుదక్క.

మూడు జిల్లాసంఘాల టెలిగ్రాం సర్దారుకు చేరకుండగానే ప్రకాశంగారికి టెలిగ్రాం ఇచ్చాడట తిరుగా వర్కింగు కమిటీవారు పునరాలోచించమని.

ఈ టెలిగ్రాం నంద్యాలసభలకుముందే ప్రకాశంగారికి అందిఉండాలె. నంద్యాలలో 19 తేది ఆంధ్ర కాంగ్రెసు... [illegible] ...గుకమిటి...లన్నీ జరిగాయి. జనరల్ బాడీలో యీవిషయంతేగా పంతులు రూలవుట్ చేశాడు. జాస్తో సభంతా కలకలారి పంతులవారి చర్యకు అసమ్మతిలాపుటకు సభలోని 88 మంది

లో 85 మంది వాకవుట్ చేశారు. తే 19 తి ఈ విషయంజరిగిన వర్కింగుకమిటీలో యీవిషయం ప్రస్తావనకురాగా రాత్రికి సంజాయిషీ చెప్తానన్నారు ప్రకాశంపంతులు. ఆరాత్రి వర్కింగుకమిటీ కూడింది. టెలిగ్రాములమీద పిలుపించినవారిలో కూడా 16 మంది వచ్చారు. ఈ వర్కింగుకమిటీలో పటేలుగారు తిరుగా ఆలోచించమన్న టెలిగ్రాం బైటపెట్టనే లేదు. ఈ విషయంవాయిదా వేసుకొన్న ప్రశ్నను తిరుగా లేవనెత్తారు. దీన్నికూడా ప్రకాశంపంతులు రూలవుట్ చేశాడు. ఈనిరంకుశాన్ని ధిక్కరించడానికి వర్కింగుకమిటీ సభ్యులు 6 మంది వాకవుట్ చేశారు. తర్వాత తిరుమలరావుగారి అభ్యర్థిత్వ తీర్మానాన్ని పట్టాభి ప్రతిపాదించాడనీ 10 మంది అంగీకరించారని తిరుగా పటేలుకు టెలిగ్రాం కొట్టాడటపంతులు. 6 గురు సభ్యులు వెడలివచ్చినతర్వాత ఏం గూడుపుఠాణీ చేశారో దేముడికే తెలియాలె. ప్రొద్దుస్తం ప్రకాశంగారి దౌష్ట్యాల విమర్శిస్తున్న పట్టాభికూడా యీచండాలాన్ని సమర్థించాడంటే దీనికేదో ప్రత్యేక కారణముండితీరాలె.

ఈదుర్మార్గపు కుట్రలన్నీ జూచిన పెద్దలు కొందరు మహాజరు తయారుచేసి పటేలువద్దకు బొంబాయికి డాక్టరు ముల్పూరు రంగయ్య, లక్ష్మీపతి శాస్త్రిలగారిని రాయబారం అంపారు.

ప్రకాశంగారి 10 మంది అంగీకరించారన్న టెలిగ్రాం పటేలుకు చేరకుండగానే విత్డ్రా చేసుకోమని సత్యనారాయణమూర్తిగారికి పటేలుగారు టెలిగ్రాంయిచ్చారు. 21 తేది సాయంత్రం చేరింది. ఆరాత్రిజరిగిన సబ్జక్టుకమిటీ మీటింగులో సత్యనారాయణమూర్తిగారు ఒకస్టేటుమెంటుచేస్తూ అభ్యర్థిత్వం విత్డ్రాచేశానన్నాడు.

డాక్టరు రంగయ్యగారి రాయబారం పటేలువద్ద నివేదిస్తూ ఉండగా సత్యనారాయణమూర్తిగారి విత్డ్రాయల్ టెలిగ్రాం పటేలుకు చేరిందట. రథంబుడింగి—డాక్టరురంగయ్యగారు జరిగిన మోసమంతా నివేదించగానే నిర్ఘాంతపోయినాడట పటేలు ఆంధ్రమూరుమార్కు టుమోసానికి.

సత్యనారాయణమూర్తిగారు అంతలో విత్డ్రాయల్ చేయకుంటే తిరుగా పునర్విచారణ కొచ్చేదికేసు. ముంచారన్నమాట—ఈలాంటి పెద్దల చేతుల్లో రేపుమంత్రిత్వాలు పెడితే ఏం కొంప మునుగుతుందో యోచించండి.

—కృష్ణా రైతు

## కాకిలెపు పన్ను.

కాసితముపై దిగుమతిపన్నును త్వరలో ప్రభుత్వమువారు తొలగించెదరని తెలియుచున్నది.

## బాతాఖానీ.

విమర్శకుడు.

ఒక్కఓటుగూడారాని దుగ్గిరాల రాఘవచంద్రయ్య సచ్ఛాస్త్రిగారిచేతగూడ పటేలుకు అప్పీలు పెట్టించింది సాంబమూర్తిగారేనట. అప్పీలుకాకితంమీద సచ్ఛాస్త్రిగారు చేవ్రాలుచేసి వకీలుగుమాస్తావద్ద చేవ్రాలుకాగితం యిచ్చినట్టు సాంబమూర్తివద్ద యిచ్చినాదటేగాని పటేలుగారి కోర్టులో దాఖలయిన అయుఫిడవిటులోని సంగతులుగాని ఎవరి దస్తూరితో వ్రాసిందిగాని సాంబమూర్తి ఆజన్మవిరోధియగు సచ్ఛాస్త్రిగారు ఎరుగనే ఎరుగరట. అయుఫిడవిటులో సత్యనారాయణమూర్తిగారిమీద అనర్హుడనడానికి అవసరమైన హేతులన్నీ నమూదుచేశారట గోదవర్తి పీఠవారు. బహుశా ప్రకాశంగారి జాబులోనివిషయాలకు యీఅఫిడవిటు అవసరమైందికాబోలు!

* * *

సచ్ఛాస్త్రిగారూ! సత్యనారాయణమూర్తి దెబ్బతింటే తిన్నాడుకాని తాము ఏమహానుభావుల్ని హ్యాండ్షేకులకోసం... [illegible] ...నాన్ని వ్రాశాలో ... [illegible] ... కలవ నీకు మిత్రుడుకావడం ఆంధ్రదేశంచేసుకొన్న పుణ్యమనుకుంటా. అప్పుడప్పుడైనా ఆంధ్రలోకాన్నుండి తపసంహారించుకొన్నట్లు ఒక అఫిడవిటుగూడా వ్రాసియిచ్చి పోయినావా పిచ్చిదొరా!

* * *

ఆత్మకూరు గోవిందాచార్యులవారుకూడ ఒక అప్పీలు పటేలుగారి హైకోర్టులో దాఖలుచేశారట. ఆచార్యులవారు 'సత్యనారాయణమూర్తిగారు రంగాగారి సెక్రటరీ'అనీకూడా వ్రాశారట తనఅప్పీలులో. ఎంతఘోరనేరము!! ఎంత ఘోరనేరము!!!

* * *

రంగాపార్టీ అంటేనే పటేలుకోర్టులో వ్యతిరేకడిసిషన్ వస్తుందని కాంగ్రెసుపెద్దల నమ్మకమైనట్టుంది. ప్రకాశంపంతులజాబులో యీఘోరవిషయంగూడా నమోదుపరచారో ఏమో!

* * *

ప్రకాశంపంతులు మంత్రిఅయితే ఆంధ్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులుగా పట్టాభివస్తాడట. అందుకనే నంద్యాల కమిటీమీటింగుల్లో ప్రకాశంగారికి నెగ్గవలసిన విషయాలన్నీ పట్టాభి పార...

దీనికొరవ 7-వ పేజీ 4-వ కాలం చూడుడు.

# ప్రకాశం పంతుల మీద అభిశంసన తీర్మానం

—[*]—

## ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారి ఆక్రోశం.

23 తేది ఏలూరులో శ్రీ. సూర్యనారాయణమూర్తిగారి భవనమున ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యనిర్వాహక వర్గం కూడి యీక్రింది తీర్మానాలు చేసిరి:—

(1) ఉభయగోదావరి కృష్ణజిల్లాల ఢిల్లీ అసెంబ్లీ స్థానమునకు రాజీనామాఇచ్చిన శ్రీ.నాగేశ్వరరావుగారి స్థానేని యోజకవర్గమునకు సంబంధించిన రైతుసంఘములు, యువజనసంఘములు, సామ్యవాదసంఘములు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము, తూర్పుకృష్ణ పశ్చిమగోదావరిజిల్లా సంఘములు, ఏలూరుతాలూకా కాంగ్రెసుసంఘము, పశ్చిమకృష్ణ, తూర్పుగోదావరి, జిల్లాకాంగ్రెసు సంఘములలోని పలువురుసభ్యులు, వ్రాతమూలముగా శ్రీకొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారిని బలపరచినప్పటికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహక వర్గమువారు 3-6-37 వ తేదీన ఒంగోలుసమావేశములో అధికసంఖ్యాకులచే వారినే సిఫార్సుచేసి గావించినతీర్మానము వెంటనే అఖిలభారత కాంగ్రెసు పార్లమెంటరిబోర్డువారికి తెలియపరచక 11 తేది వరకు ఆపుదలచేసి తీర్మానమును అములుజరుపుటకు ప్రయత్నించక పోవడమే గాక తెరచాటున ప్రజాస్వామికసూత్రములకు విరుద్ధముగా పక్షపాతదృష్టితో తామభిమానించిన తిరుమలరావుగారినే సిఫార్సుచేయుచూ అఖిలభారత కాంగ్రెసు పార్లమెంటరీ సబ్‌కమిటీ అధ్యక్షులైన శ్రీవల్లభభాయి పటేలుగారికి వ్రాసియుండుటయు, నంద్యాలలో జరిగిన కాంగ్రెసుసంఘ కార్యనిర్వాహకసంఘ సమావేశమందు పై సందర్భమును గురించి చర్చించుటకు అవకాశమివ్వకపోవుటయేగాక దానిని రద్దుచేయించినందులకున్నూ, తమ కిష్టములేని తీర్మానము లపజయము పొందునను భయముతో నంద్యాలలో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ సాధారణసంఘ సమావేశములో యీవిషయమును గురించి ఏమీ చర్చింపకుండా చేసినందులకున్నూ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు, ప్రధానకార్యదర్శి మున్నగువారి చర్యలను యీకమిటీవారు తీవ్రముగా నిరసించుచూ, యిదివరకే రైతుసంఘములపట్ల చులకనభావమును జూపుచున్న ఆంధ్రకాంగ్రెసు నాయకత్వముపట్ల యీచర్య మరింత అసంతృప్తిని పెంపొందింపచేయుచున్నదనియు, కాంగ్రెసుప్రతిష్ఠను కాంగ్రెసుబలమును, స్వాతంత్ర్యోద్యమమును, క్షీణింపచేయుచున్నదనియు, యీసంఘమువారు తీర్మానించుచున్నారు.

(2) ఉభయగోదావరి కృష్ణజిల్లాలతరపున ఢిల్లీ అసెంబ్లీస్థానమునకు శ్రీకొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారిని అభ్యర్థిగాపెట్ట నిరాకరించడములో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులగు టంగుటూరు ప్రకాశంపంతులు, ప్రధాన కార్యదర్శి బులుసుసాంబమూర్తిగార్లు చేసిన అన్యాయములను విచారించుటకుగాను అఖిలభారత కాంగ్రెసు వర్కింగుకమిటీ ఏ రీతులో కనీసము ఒక్కరైన యుండు విచారణసంఘమును నియమించవలసినదిగా కాంగ్రెసు వర్కింగు కమిటీ వారిని యీసంఘమువారు కోరుచున్నారు.

మకాం ఏలూరు 23-6-37 } చలసాని వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర రైతు సం॥

జమీన్ రైతు

25—6—37.

## రాజప్రతినిధి ప్రకటన.

కడను మానము వహించియుండిన రాజప్రతినిధి ప్రకటనగూడ వెలువడినది. గాంధీజీ కడపటి కోరిక, మంత్రులకును, గవర్నరులకును భేదాభిప్రాయము కలిగినపుడు మంత్రులను రాజీనామా యియ్యవలెనని గవర్నరులు కోరవలెనని హామీ యిచ్చుటకు వీలులేదనిరి. గవర్నరులు సర్వశక్తుల యిటువంటి పరిస్థితు లుదయించకుండ ప్రయత్నించెదరనియు, ఒకవేళ భేదాభిప్రాయము సర్వదిశలతో మంత్రులు బహిరంగముగ ప్రకటించవచ్చుననియు తెలిపిరి. ప్రత్యేక బాధ్యతలలోగూడ గవర్నరు తన మంత్రుల అంగీకారమును పొందుటకు కోరుచుందురనిరి. విభేదము జనించినపుడు గవర్నరులు మంత్రులకు తమ అభిప్రాయములను స్పష్టముగా చెప్పుదురనియు మంత్రులవాదములు సరియైనవని తోచినచో గవర్నరులు తమ వుద్దేశములను మార్చుకొనెదరనియు చెప్పిరి. మంత్రుల బాధ్యతలకు సంబంధించిన విషయములలో మంత్రులసలహా గవర్నరుకు అంగీకారము కాకపోయినను గవర్నరులు మంత్రులసలహా అంగీకరింపక తప్పదనియు, అవిషయములలో యేలాటి జోక్యము కలిగించుకొన వీలులేదనియు తెలిపిరి. మంత్రులు చేసినదానికి అనుకూలముగా నుండవలెనని ప్రతిగవర్నరు యత్నించుచుండుననియు, తన ప్రత్యేక బాధ్యతా నిర్వహణమందుకూడ స్వల్ప విషయముల విభేదములు రాగూడదని వాంఛించుచుందురనియు చెప్పిరి. వీరి ఉపన్యాసధోరణి బట్టి చూచినచో కాంగ్రెసుకోరినదానిని స్పష్టముగ అంగీకరించినటుల చెప్పక, అభావమును సూచించునటుల ఉపన్యాసమును గావించిరి.

గత 3 మాసముల అనుభవమువలన గవర్నరులు మంత్రులమధ్య విభేదములు రాదనుకొనగలవను అపోహ జనించుటకు అవకాశములేదనిరి. కూర్మారెడ్డిగారి మంత్రిత్వము తీవ్రమైన విచర్యను, కార్యప్రణాళికనుచేపట్టక తమకాలమును ఏటులనో గడపుకొనుచుండిన కాలములో జరిగినటులనే కాంగ్రెసువారు పదవులను స్వీకరించిన తరువాతకూడ అదేవిధముగ గవర్నరు మంత్రులమధ్య సామరస్యముండగలదని వూహింపజాలము. కాని రాజప్రతినిధిగారు తన ఉపన్యాసమందు కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరించవలయునని తామెంతయు అభిలషించుచున్నటుల తెల్పిరి.

నూతన రాజ్యాంగ విధానమును భగ్నమొనరింపవలెనని ఫైయిజపూరు కాంగ్రెసు మహాసభలో చేయబడిన తీర్మానము రద్దుకాలేదని జట్లండు ప్రభువు చెప్పినదానికి కాంగ్రెసు అధ్యక్షుడు ప్రత్యుత్తరమిచ్చుచు ఆ తీర్మానమును రద్దుచేయుటకు అధికారము భారత కాంగ్రెసు సంఘమువారికే కలదనియు, మంత్రిపదవుల స్వీకరణము తాత్కాలికము, కేవలము అల్పవిషయముగాన దీనికట్టి ప్రాముఖ్యతయు యివ్వకూడదనిరి. ఇందువలన కాంగ్రెసు తీర్మానము మంత్రిపదవీ స్వీకరణమునకు అడ్డు తగులజాలదని తెలియుచున్నది. ఈ అభిప్రాయమునే బాబు రాజేంద్ర ప్రసాదు గారు కూడ ప్రకటించియున్నారు.

"ఈ రాజ్యాంగ విధానమును నిర్మూలించుటకు మన మొనరించునట్టి ప్రతి ప్రయత్నమునకును అనుకూలముగనో ప్రతికూలముగనో ఫలితము కలుగవలెనుగాని అది నిరుపయోగము కాకూడదు. ఇట్టి ఉద్దేశ్యము కొనసాగుట కొరకు పదవులను స్వీకరింపవచ్చును. రాజ్యాంగ విధానమునుగూడ కొనసాగింపవచ్చును. కావున పదవులను కోరకు వారందరును ప్రభుత్వమునకు తోడ్పడుచున్నవారే అనగూడదు."

రాజప్రతినిధి ఉపన్యాసమునుగురించి భావికర్తవ్యమును నిర్ణయించుటకు కాంగ్రెసు వర్కింగుకమిటీ జూలై నెల 5 తేదీ జరుగనున్నది. భారమంతయు గాంధిగారి తుదిపలుకుమీదనే ఆధారపడి యుండును.

జాగుసేయక కాంగ్రెసువారు పదవులను స్వీకరించి తమపరిపాలనా విధానరుచిని ప్రజలకు కలుగజేయవలెను. ఇప్పుడు నడమంత్రపు మంత్రులు, తదితరులు గావించుచున్న వ్యతిరేక ప్రచారమును అంతమొందింపవలెను. ఒకవేళ కాంగ్రెసువారు గవర్నరులతో ఏకీభవింపక రాజీనామా యివ్వ తటస్థించినను, ప్రజలందరు కాంగ్రెసుప్రక్కనే నిలబడగలరు. కాంగ్రెసు శక్తి, బలము యినుమడించి తరువాత అవలంబించబోవు కార్యక్రమము దిగ్విజయముగ నెరవేరగలదు. జూలై 3 తేదిజరుగు కాంగ్రెసు వర్కింగు కమిటీవారు పదవీస్వీకారమునకు అనుకూలముగ తీర్మానము గావించెదరని యాశించుచున్నాము.

---

నెల్లూరుజిల్లా ఎడ్యుకేషన్ కౌన్సిలు దుష్పరిపాలన.

---

నెల్లూరుజిల్లా ఎడ్యుకేషన్ కౌన్సిలు పరిస్థితులు శోచనీయముగ నుండుటనుబట్టి ప్రభుత్వమువారి దృష్టినాకర్షించినందుకు ...లకు అభినందించవలసియున్నది. ప్రభుత్వమువారిచే ప్రత్యేకముగ పంపబడిన డివిజనల్ ఆఫీసరగు డి. సదాశివరెడ్డిగారు యీవారమున 4 రోజులు కౌన్సిలు ఆఫీసును తనిఖీ చేసిరి. వీరి రిపోర్టు ప్రభుత్వమువారికి త్వరలోనే పంపబడునని తెలియుచున్నది. మావిలేఖరి వారిని దర్శించినపుడు కొన్ని విషయములలో మేనేజర్ల కడనుండి అర్జీలువచ్చినగాని డిపార్టుమెంటువారు తమంతట తామే జోక్యము కలిగించుకొనుటకు వీలులేదని చెప్పుట సమంజసముగ లేదు. మేనేజర్లు కౌన్సిలువారిపై బహిరంగముగ ప్రతిఘటనమొనర్పజాలరు. లోపములున్నవని అధికారులకు తెలిసినప్పుడు పరిపాలనాసౌష్టవము నిలబెట్టుటకై తామే విచారణను పూనుకొనుట అత్యవసరము. ఇంతవరకును చక్కబడకుండుట విచారకరము. పరిపాలనా లోపములన్నియు ...రెడ్డిగారి దృష్టికి వచ్చియుండగలవు. ప్రస్తుతపు స్థితులలో ప్రత్యేక ... నియమింపబడినగాని కొన్ని నష్టములనుండి రక్షింపబడుటకు అవకాశము యేర్పడజాలదు.

---

# ఎలెక్షను జరుగుతుంది

## కృష్ణ గోదావరి జిల్లాల భారతశాసన సభాభ్యర్థి.

---

నెల్లూరు 23 తేది—

సత్యనారాయణమూర్తిగారు 23 తేది అభ్యర్థిత్వం ఉపసంహరించుకొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి పెదపూడు వాస్తవ్యుడు, కొసరాజు రామయ్యచౌదరి (వెంకటరంగాగారునజీర్గారు) గారికల్లుడు, ఖద్దరుధారి, కాంగ్రెసుసామాన్య సభ్యుడు, జిల్లాబోర్డుసభ్యుడైన గోపాటి వెంకటకృష్ణయ్య చౌదరిగారు విత్‌డ్రాచేయలేదు. అంతకుముందు కాంగ్రెసుపార్టీవారిచేతుల్లో ఉన్నాడనుకొన్న వెంకటకృష్ణయ్యగారు కృష్ణజిల్లా చల్లపల్లిమిత్రుడు వడ్డికోట నాద్రిగారు మరికొందరి దర్శనంలో కథమారిపోయింది.

ప్రకాశం, సాంబమూర్తిగార్లు చేసిన అవకతవకతో కులతత్వంపూర్తిగా రేగదీయపోతున్నారు. పిఠాపురం, చల్లపల్లి సాయపడతారనే ధైర్యమే వెంకటకృష్ణయ్యను విత్‌డ్రా చేసుకోకుండా చేసింది. 22 తేది విత్‌డ్రాచేస్తానన్న వెంకటకృష్ణయ్యగారు 23 తేదికి మారిపొయ్యారు. మైనరుగారికి కాంగ్రెసువారి సాయం ఉండలేదు. విత్‌డ్రాచేయించడానికి వచ్చిన బొడ్డవాకయ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి మధురవాక్కుగూడ నిరర్థకమైంది. మారిన నర్సన్నగారు వెంకటకృష్ణయ్యగారి వామిసేవక్ ఫాంలో ప్రపోజరుగా ఉండడమేగాక 23తేదిగూడ వెంకటకృష్ణయ్యగారికి, సారథ్యం వహించడం చేతప్పమాటగాదు.

మూడుజిల్లాల మొత్తంఓట్లు షుమారు 62 వేలు. ఇందులో తూర్పు గోదావరి 30 వేలు, పశ్చిమగోదావరి, కృష్ణ 32 వేలు వుంటుంది.

ఈపోటీజరిగితే జయమేమో కాంగ్రెసుదేగాని ప్రచారం, శ్రమ, ధనం చాలా అవసరం. ఎదుటిపక్షపు ప్రావణ, భాద్రపదాలు కలుసుకున్నా కనీసవర్షం కురిపిస్తేగాని ఫలితంనున్న.

సాంబమూర్తి, ప్రకాశంపంతులుగారి అవకతవకలు మాత్రం ప్రచారకులు పల్లెల్లో బూతులు తిట్టించుకుంటూ కాంగ్రెసు ప్రచారానికి పోవాలె. అదీ యీ కార్యక్రమంలో విశేషం.

వీలూరువాసి.

---

## నెల్లూరు వార్తలు.

---

మదమనూరు పూజేటి అచ్చమ్మ నెల్లూరు సంపూర్ణలక్ష్మి కాలకు రూ 6—0 లు మాగాణి దానంచేసింది. వెంకటగిరి సంస్థానపు చవికరాలకుగూడ యింతకాలానికి ప్రాప్తించింది.

గండవరం వాస్తవ్యుడు వడ్లపూడి పాపయ్య ఆ కే మాదిగహరిజనుడు ట్రంకురోడ్డు 116 మైలులో నలిపంటిని పెట్టించి నీర్లుపోసే కూడ్రెడ్డికి రు 5 జీతమిచ్చి బాటసారులకు దాహోదకం యిప్పిస్తున్నాడు, దానధర్మాలుచేయని ధనికులకు గుణపాఠార్థంగా. ఇవిరేంపు దానధర్మాల విలువను ప్రజలకు తెలుపుతున్న కన్నమాట.

నెల్లూరుజిల్లా కాంగ్రెసుసంఘ సమావేశము 27 తేది నెల్లూరులో జరుగును.

పొదిలితాలూకా కాంగ్రెసుసామాన్య సభ్యుల మీటింగు జూలై 5 తే పొదిలిల్లో సమావేశమగును,

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ యూనియనుకు యిండివిజువల్ షేరు హోల్డర్ల తరపున రా॥ సా॥ విశ్వనాథరావు, రేబాల దశరథరామిరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, రేబాల పట్టాభిరామిరెడ్డి, యం. వి. నరసింహారావుగారలును, లిమిటెడ్ సొసైటీలనుండి ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఎన్నికొనబడిరి.

నెల్లూరుటౌన్ విలేజిపంచాయతీకోర్టు ఎన్నికలు జూలైనెల 3 తేది జరుగును.

22 తేది సాయంత్రము కపాడిపాలెంలో 8 యిండ్లు తగులబడినవి. ఒక మోటారుషెడ్డు, అందులోని మోటారు తగులబడెను. మునిసిపల్ కమీషనరుగారు ఫయర్ యింజన్ తెప్పించి మంటలను చల్లార్చుటలో ఎక్కువగ కష్టపడిరి. ముత్తరాజు గోపాలరావు, త్వరకవి నారాయణరావుగారలు కూడ ఎక్కువగ తోడ్పడిరి. 1 గంటలో మంటలు ఆర్పివేయబడెను.

అఖిలభారత గ్రామపరిశ్రమోద్ధరణ సంఘ కార్యదర్శి జె. సి. కుమారప్పగారు జూలై 5 తేది పల్లెపాడుకు వచ్చెదరు.

---

మునిసిపల్ భవనముపై జాతీయపతాకము ఎగురవేయకూడదు

మునిసిపాలిటీ భవనములమీదగాని, స్థానిక సంస్థల భవనములమీదగాని, జాతీయ పతాకమును ఒంటరిగా విడిగాగాని, బ్రిటిష్‌వారి యూనియన్‌జాక్ జెండాతో కలిపిగాని ఎగురవేయకూడదనియు, అట్టి జాతీయపతాకమును ఆభవనములపై నెలకొల్పుట రాజభక్తికి విరుద్ధమనియు, ఒకవేళ మునిసిపాలిటీలోను లోకలుబోర్డులోను అట్టి జాతీయపతాకమును తమ భవనములపై నెలకొల్పవలెనని తీర్మానించినను కార్యనిర్వాహాధికారు లట్టితీర్మానములను అమలు జరుపరాదనియు తెలుపుచు మునిసిపాలిటీల కన్నింటికిని ప్రభుత్వంవారు వుత్తర్వులపంపిరి.

---

## పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారి నిర్యాణము.

---

కలువాయి తాలూకా ... అసమాన కీర్తి సంపాదించిన పర్వ[illegible] నిన్న మధ్యాహ్నము 1 గంటకు అల్లూరులో స్వర్గస్థులైరి.

---

# రైతుదండు

## జూలై 2 ఇచ్చాపురాన్నుండి

ప్రారంభోత్సవం
స్వామి సహజానందగారు.

రైతుదండు జూలై 2 తేదీ ఇచ్ఛాపురా న్నుండి ప్రకాశంపంతుల దుర్గాగ్రహానికి గురియైన ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారి నాయకత్వం క్రింద బైలుదేరుతుంది.

స్వామి సహజానందగారు ప్రారంభోత్సవం జరుపుతారు. రంగా మొదలగు రైతునాయకు లంతా సమావేశమౌతారు. ఈ రైతుదండుతో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధానకార్యదర్శి నల పాటి వెంకటేశ్వరరావుగారు, మద్రాసు శాసన సభ్యులు ప్రజావాణి పత్రికాధిపతులు పుల్లెల శ్యామసుందరరావుగారు, ఆంధ్ర రైతురక్షణ సంఘాధ్యక్షులు గౌతులచ్చన్నగారు, రైతునాయ కులు దుక్కా సూర్యనారాయణరెడ్డిగారు ఇంకా పలువురునాయకులు కాలినడకను బైలుదేరు తున్నారు.

ఈరైతుదండుతో బైలుదేరుటకు పలుచోట్ల నుండి వాలంటీర్లు దరఖాస్తులంపుచున్నారు. వారి సంచార కార్యక్రమం ముందుగా అన్నిపత్రికల్లో ప్రకటింపబడును.

రైతుకవి పురిజాల వెంకటప్పారావుగారు కూడా యీదండుతో బైలుదేరి ప్రతిరాత్రి ఆయామజిలీలలో కాంగ్రేసుహరికథలు చెప్పుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి.

రావిపాటి కామేశ్వరరావుగారుకూడ గుంటూరుజిల్లా ప్రచారంలో యీదండుతో ప్రతి రాత్రి కాంగ్రేసుహరికథలు చెప్పడానికి వాగ్దానంచేశారు.

రైతుదండులో వచ్చువారు ఖద్దరు కాకిరంగు నిక్కరు, మామూలుచొక్కా, ఖద్దరు తెల్లటోపీ ధరించవలసినట్లు నిర్ణయించారు.

వీరు ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభవారు ౹౹రి 12 తేదీ ఆమోదించిన ఎస్టేట్సులాండు ఆక్టు, ఫారెస్టుఆక్టు, ఋణవిమోచనచట్టము, భూమిశిస్తు నిర్ణయవిధానము మొదలగునవి ప్రజల్లో ప్రబోధం చేస్తూ, వారి అంగీకారంపొందుతూ, స్థానికవసరాల తెలుసుకొంటూ ప్రచారంచేస్తారు.

వీరితో ఆయాస్థానిక కాంగ్రేసుసంఘాలు, సామ్యవాదసంఘాలు, యువజనసంఘాలు, రైతుసంఘాలు, చేతులుకలిపి యీ ప్రజాప్రబోధానికి తోడ్పడవలెను.

ప్రతిమజిలీలో రైతుసంఘ సభ్యుల్నికూడా చేరుస్తారు. కావున స్థానిక రైతుసంఘాలు అవసర సన్నాహంతో సిద్ధంగా ఉండవలెను.

—మా విలేఖరి.

## జపాను 5 సం॥ ప్లాను

జపాను పరిశ్రమలను వృద్ధిచేయుటకు 5 సం॥ [illegible] దీనిక్రింద కోట్ల లక్షలరూపాయలు పట్టాను. 1938 నుండీ యీప్లాను అవలంబించబడును.

## ప్రధానమంత్రి
# రెడ్డినాయుడుగారి నిర్ఘాంతం




“రాజప్రతినిధిగారి సందేశం యిలా పలచగా ఉంటుందని నాబోంట్లు కలలోకూడా అనుకోని విషయం.

అహా!! కాంగ్రేసు సూర్యభగవానుడా! క్రియాసిద్ధంటే నీదేనయా!

మాకంతా ఇక అంపకాలేనా?

బహిరంగలేఖ.

## యల్ సుందరరాజయ్యంగారికి- చిత్తూరు.

అయ్యా!

తాము రైతునాయకులు, అందులో జమీన్ రైతునాయకులు. చిత్తూరుజిల్లాకంతా ప్రాతినిధ్య వహించిన జవాబుదారీగల ఆంధ్రరాష్ట్ర కాంగ్రేసు వర్కింగుకమిటీ సభ్యులు.

8 తేది ఒంగోలులో జరిగిన వర్కింగుకమిటీకి తామురాలేదు. అక్కడజరిగిన చర్చలు ఏమీ తామువినలేదు. ఏఏసంఘాలు సత్యనారాయణ మూర్తిని సూచించినవో తామెరుగరు. ఒంగో లులో జరిగిన మీటింగులో ఆంధ్రరైతుసంఘ ప్రధానకార్యదర్శి సత్యనారాయణమూర్తి గారి పేరు సిఫార్సుచేసిన విషయమైనా పత్రికలలో చూచియుంటారు.

అట్టి పరిస్థితుల్లో తమవద్దకు తిరుమలరావు గారు వచ్చి ప్రతిమాలుకొన్నంతనే పద్ధతికి వ్యతి రేకంగా తాము తిరుమలరావుగారి అభ్యర్థిత్వాన్ని బలపరచడం చూస్తే నవ్వువస్తున్నది.

ఆనిరోజాకవర్గం ఏకట్టో మీ రెరుగరు. అక్క డపరిస్థితులేమిటో మీ కు తె లి య వు . తెలిసిన వారు, కష్టసుఖాలం అనుభవించేవారు, నాలు గింట్లో 3 జిల్లా కాం॥ సంఘాలు, రైతుసంఘాలు సామ్యవాదసంఘాలు, యువజనసంఘాలు, ఎన్ను కొన్నఒకర్ని, అన్నివిషయాలు అందరు చర్చించు కొని అధికసంఖ్యాకులు తీర్మానించిన ఒకర్ని మీరు తిరస్కరించడం చూస్తే తాము ఏమీతెలి యని అమాయకులన్నాకావాలి; లేక స్వాతంత్రి భావాలులేని పరతంత్రులన్నాకావాలె; లేదా [illegible] కావాలె.

ఈవిషయంలో తమచర్యను ఏమిగా సమర్థి స్తారో చూడవలసియున్నది. మీరు జరిపినయీ అవిచార కార్యంవల్ల పంతులపార్టీవారు రైతుసం ఘాలుండకూడదనీ, రైతునాయకుల్ను అణచి వెయ్యాలనీ చేసేకుట్రలో తామొకరైనారు.

కావున తమచర్య వల్ల రైతులోకానికి తీరని నష్టం వాటిల్లినదని చెప్పకతప్పదు. ఈ అపకారా నికి తాము సిద్ధులగుట ఏం కారణమో? వెంటనే తెలుపకోరుచున్నాను.

—చిత్తూరుజిల్లా జమీన్ రైతు.

## బుచ్చి విమర్శనలు.

రాళ్లతోకొట్టినవార్ని పూలతోపూజిస్తారా? అందరు గాంధిమహాత్ములు, ఏసుక్రీస్తులైతేగా తప్ప. అపకారంచేసినవారికి ఉపకారం ఏలాచే స్తారు చెప్పండి మరి?

కొడ్లవారి నల్లవైద్యులవేల రూపాయల దస్తావేజు బెజవాడరామిరెడ్డిగారు ట్రాన్సుఫరుచేసుకొన్నా రని పత్రికల్లో ప్రకటనచేయించుకొంటే బెజవాడరామిరెడ్డిగారి పాటినట్టేబండ్లు ముందు రోజు అక్రమంగా కొడ్లసంస్థానంవారు మళ్లీ కొట్టితే మరురోజు ప్రోనోటుట్రాన్సుఫరు అయిం దనికూడ ఎందుకు ప్రకటింపించియుండకూడదు? సంస్థానంవారు ప్రతినిమిషం చేసే అక్రమ, అన్యా య, అసభ్య ప్రవర్తనల్లో ఇది ఏపాటి? ప్రకటిం చేవారుంటే దినానికి బోలెడు.

—పౌరుడు.

## కందుకూరు డివిజన్ రైతు మహాసభ.

కందుకూరు డివిజన్ రైతు మహాసభ జూలై రెండోగవారములో కనిగిరి యందు జరుపవలెనని లకయి ఆ సెంబ్లీనాయకుల నాహ్వానించ నైనది. 26-7-37 దిన కనిగిరిలో శ్రీ ఓలేటి [illegible] గారి [illegible] ఆహ్వానసంఘ మేర్పాటుచేయుటకు రైతులెల్లరు రావలెను.

—కందుకూరు డివిజన్ రైతులు.

## బాతాఖానీ

(5 వ పేజీ తరువాయి.)

ధ్వంసేపి పదవు దక్కించారు. అంటే! అక్రమా లన్నీ సమర్థించాడన్నమాట. పాపంశమించుగాక!!

* * *

పంచవర్తమానపత్రం రిపోర్టు తెలియకముందే 23 తేదీదాకా విత్డ్రాయల్ టైం ఉన్నా ఆలోపే విత్డ్రాచేయమని అన్నపూర్ణయ్యగారు సత్యనా రాయణమూర్తిని అనాలోచితంగా ఏల తొందర పెట్టాలని వచ్చిందో చోద్యంగావుంది.

* * *

8 తేదీ ఒంగోలు మీటింగులో సత్యనారాయ ణమూర్తిగారికి ఓటుచేసిన కామేశ్వరరావుగారు 19 తేదీ తిరుమలరావుమూర్తిని సమర్థించిన 10 మందిలో చేరాడట. కామేశ్వరరావు పంతులుగా ర్నినమ్మి దిగినవాడెవరు ముందుకొచ్చాడు గనుక?

* * *

మిస్టర్ పట్టాభీ! పటేలుగారి దుర్బుద్ధిత్వాన్ని ఎదురుకొంటూ నామినేషన్ వేసిన సత్యనారా యణమూర్తిగారిమీద డిసిప్లైనరీ ఆక్షన్ తీసుకో మన్నారట! ఈ విషయంలో ఏలినవారిసాక్షిగా బాధ్యతగల కాంగ్రేసువారు చేయకూడని అ సభ్య కార్యాలన్నీ చేసిన మహోదార చరితులు ప్రకాశం, సాంబమూర్తిగార్లమీద ఎందుకు డిసి ప్లైనరీ ఆక్షన్ తీసుకోకూడదో? కొంచెం, కాం గ్రేసుకోసం తిరగేసి చదివండి మహాప్రభో!

* * *

వందేమాతరంలో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రేసు కమిటీ మీటింగులలో ప్రకాశంపంతుల చర్యను ఎదుర్కొనే వారిపేర్లంతా లిస్టువ్రాసుకొంటున్నా డట-ఎందుకో? మంత్రులైనాక పోలీసులకిచ్చుట కా? లేకపోతే డిసిప్లినరీ ఆక్షన్ తీసుకోవడాని కో? వెంకటగిరి రాజాగారిమాదిరి అనిభేదుల లిస్టులో చేర్చడానికో? చివరకు నవ్వులాట కొచ్చింది పంతులచర్య.

* * *

ప్రకాశం పటేలు ప్రభుత్వంవారి అన్యాయ తీర్మానాన్ని గూర్చి కృష్ణజిల్లావారు ట్రంకు ఫోనులో జవహరిలాలుతో మాట్లాడారట. పటే లుతో పండిట్ కూడా ట్రంకుఫోనులో మాట్లా డటకూడా- పటేలుతీర్మానంమీద అవసరమైతే అపీలు చేస్తే వర్కింగు కమిటీలో పెడతానన్నా డట జవహరిలాలుగారు. సత్యనారాయణమూర్తి గారుచేత విత్డ్రా చేయించడంతో అంతాకుదు టుకపోయింది.

* * *

కొద్దికాలమేగదా! ఎందుకీ ఆందోళనంటా రేమో? కాంగ్రేసు పెద్దలు రైతుసంఘాలు, రైతు నాయకులపట్ల జూపునిరాదరణ, ప్రజాభిప్రాయా న్నిత్రోసిపుచ్చే నిరంకుశతను ఎదుర్కొనివారికి గుణపాఠ చెప్పడానికే యీ ఆందోళన అవసర మంటాను.

## వవ్వేరు ఫారెస్టు పంచాయితీ ఎన్నికలు.

ఈ రెండుకేన్ద్రములో ఓటర్లు తక్కువపడితే లరవ పాలెం, కనిపిరిపాలెం పాటుల్ని కూడ వవ్వేటి పాయలక్రిందనే జమకట్టారు—

ఈ ఎన్నికల్లోనే సంపాదానికి, సృతిరక్షప్రచా రంచేసిన కాటంరెడ్డి రామిరెడ్డి ఎన్నుబడ్డారు. గెల్చ నొట్టుబడినది—

[illegible] అక్రమాలుకావు కాబోలు?

—పౌరుడు.

## రాజీనామా లేక బర్తరఫా?

1 వ పేజీ తరువాయి.

లను విషయములలో గవర్నరులు మంత్రులసలహాను విధిగా నంగీకరింపవలెను. ప్రత్యేకబాధ్యతల విషయమున, గవర్నరు మంత్రులసలహా నంగీకరించినను, అంగీకరింపకపోయినను, అతను పార్లమెంటుకు జవాబుదారిగానుండును. మంత్రులసలహాను గవర్నరు అంగీకరింపకాలనిచో అందుకు బాధ్యతను గవర్నరే గాని, మరెవ్వరును గారు. ఈ సందర్భమున గవర్నరు నిర్ణయమునకు మంత్రులు బాధ్యతను వహింపరు. తమకానిర్ణయమునందు బాధ్యత యేమియులేదని యిష్టమువచ్చినచో మంత్రులు బహిరంగముగా చెప్పవచ్చును. గవర్నరు చేసినదానికి వ్యతిరేకముగ చేయాలనకున్నదని తాము చెప్పితిమనికూడ యిష్టమైనచో మంత్రులు చెప్పవచ్చునుగాని, మంత్రులుచేసినదానికి అనుకూలముగా నుండవలెనని ప్రతిగవర్నరు వాంఛించుచుండును. తన ప్రత్యేకబాధ్యతా నిర్వహణమునందు మంత్రులతో స్వల్పవిషయముల విభేదములు రాగూడదని అతను తలచుచుండును. ఒక విషయములో విభేదము వచ్చినపుడు తన అభిప్రాయమేమో గవర్నరు మంత్రులకు స్పష్టముగా చెప్పును. ఒకవృత్తన్య ఎందుకుచేయవలెనో, ఒకవిధముగా ఎందుకుప్రవర్తించవలెనో ఆయన మంత్రులకు బాగుగా తెలుపును. మంత్రులు తమవాదమునకు విరుద్ధముగ చెప్పువాదములను ఆయన సావధానుడై వినును. మంత్రులవాదములు సరియైనవని తనకు తోచినచో ఆయన తనసూచనలను అవసరమైనంతవరకు మార్చుకొనును. మంత్రులు చెప్పునదిసమంజసముకాదని ఆతనికితోచినచో వారి సలహాను నిరాకరించినందుకు కారణమును చూపి, తర్వాత గవర్నరు నిర్ణయము గావించును. తాను చేసినది సరియైనదని మంత్రులకు బాగుగా బోధపరిచి, మంత్రులు వినినప్పుడే గవర్నరు చర్యగైకొనును. మంత్రులు తాను చేసినదానికి అనుకూలురు కాకపోయినచో, తననిర్ణయమే సరియైనదని తాను మంత్రివర్గమువారికి నచ్చచెప్పజాలకపోతినే యనుచింతతో గవర్నరు అక్టుద్వారా తనపై విధింపబడిన బాధ్యతను నెరవేర్చును. ఈయభిప్రాయములు నామిమాత్రమేగాక, ఇండియామంత్రివి, గవర్నరులవియుకూడ నైయున్నవి.

మంత్రుల సలహాలకు వ్యతిరేకముగ గవర్నరు ఏదైన నొక విషయములో వ్యవహరించినపుడు, ఆవ్యవహారవిషయము చిన్నదైనను, గొప్పదైనను వస్తుతః అవ్యవహారవిషయములో గొప్పసారాంశకీడైన యిమిడియున్నను లేకున్ననుగూడ, మంత్రులమాటను గవర్నరు నిరాకరించినాడన్న కారణముచేతనే మంత్రులు తమ హోదాకు భంగము కలిగినట్లు భావింపవచ్చునా? చిన్నవిషయానికి పెద్దవిషయానికి గూడ మంత్రులు ఒక్కరీతిగా పట్టుదల వహించుట న్యాయమగునా?

ఏదైన నొక తీవ్రమైన భేదాభిప్రాయము మంత్రులకును గవర్నరుకును కలిగినపుడు మాత్రమే ఉభయులను సంబంధము విడగొట్టుకొనవలసిన సందర్భమేర్పడునని గాంధిజీ సూచించిన సలహా చాల సహాయకారిగా యున్నది. ఒకవిషయమున మంత్రులను ఒప్పించుటకు గవర్నరు విశ్వప్రయత్నములుచేసి ఇకగత్యంతరములేక మంత్రుల యభిమతములకు భిన్నముగ వ్యవహారిచర్యకు బదిపినట్టి సందర్భము తీవ్రభేదాభిప్రాయము గల సందర్భమని నాయుద్దేశము. రాజీనామా మంచిదా, బర్తరఫు మంచిదా యని నిర్ణయించినపుడు, రాజ్యాంగ పరిపాలనా సంప్రదాయము లన్నియును రాజీనామాపద్ధతినే ఎక్కువగా సమర్థించుచున్నవి. రాజీనామా నిచ్చుటయే మంత్రివర్గముయొక్క ఆత్మగౌరవప్రతిష్ఠకు అనుకూలమై యున్నది. గవర్నరుయొక్క చర్యను మంత్రులు బహిరంగంగా అధిక్షేపించుచున్నట్లు సూచించుటకు రాజీనామా పద్ధతియే చక్కముగ నుండును. రాజీనామాయనునది మంత్రులు తమకు తాము తలచుకొన్నవెంటనే మంత్రులు చేయుగల్గినపనియై యున్నది. బర్తరఫుచేయుటయనునది రాజ్యాంగవిధానములలో చాలా అరుదుగా కన్పించును. మంత్రులను గవర్నరు బర్తరఫుచేయవలెననుటవల్ల గవర్నరుకంటే మంత్రులు క్రిందివారనియు తక్కువవారనియు ఒకభావము స్ఫురించును. అట్టిన్యూనత మంత్రులకు ఈనూతన రాజ్యాంగవిధానములో లేకుండచేయవలెననియే మాధ్యమసంకల్పము. మంత్రులు రాజీనామా నీయవలెనని గవర్నరులు నిర్బంధించి కోరవలెను. మరొకపద్ధతి యీకొత్తరాజ్యాంగచట్టములో నెక్కడను నిర్బంధింపబడలేదు. కనుక అట్టిపద్ధతిని అవలంబించుటకు గవర్నరులకు సాధ్యపడదు.

ఎప్పుడో అరుదుగా అపురూపుగా సంభవించే పరిస్థితిని ప్రమాణంగా స్వీకరించుట అవివేకము. గవర్నరునున్ను, మంత్రులకున్ను పరస్పర సామరస్యమును, సుహృద్భావమును సర్వసాధారణంగా అమరియుండుట సుసాధ్యమని మనము ఊహింపవచ్చును. అందులో గొంతెమ్మకోరిక ఏమియు లేదు. ఉభయులకునుగల సద్భావ సహకారముల వల్ల నిత్యకృత్య పరిపాలనా వ్యవహారములలో కలిగెడి భిన్నాభిప్రాయములన్నియు సులభంగా పరస్పర సమాధాన కరముగ పరిష్కృతము లగుచునే యుండగలవు. కనుక అట్టిపరిస్థితులలో రాజీనామావిషయముగాని బర్తరఫు విషయముగాని ప్రధానాంశముగా చర్చింపవలసిన అగత్యము కలుగనే కలుగదు. మంత్రులతో స్పర్ధలను తాము కల్పించుకొనరాదని గవర్నరులు ఆతురత కల్గియున్నారు. అంతేకాదు, మంత్రులు పేచీపెట్టినప్పటికిని, వారితో అభిప్రాయభేదములను వీలైనంతవరకు పరిష్కరించుకొనుటకు తాము విశ్వప్రయత్నములను చేయవలెననియే గవర్నరులు మనసారకోరుచున్నారు. గవర్నరుల విషయమై నేనీమాట గట్టిగా ఋజావుగా చెప్పగలను. కనుక ప్రతిష్టంభనలు సంభవింపగలవని మనము లెక్కలు వేసికొనుట అనవసరము. కొన్ని రాజ్యాంగతంత్రములకొరకై గవర్నరులు ప్రత్యేకాధికారములను చలాయించెదరని సందేహించుటకు కించిత్తయినను అవకాశములేదని నేను వివరించి చెప్పుచున్నాను. నేను ఆయాగవర్నరుల తరఫున, పరిపూర్ణాధికారముతో, పరిపూర్ణ విశ్వాసముతో యీమాటలు చెప్పుచున్నాను.

ఇపుడు అధిక సంఖ్యాకపక్షములకు చెందిన మంత్రివర్గములు కొన్ని రాష్ట్రములలో యేర్పడియున్నవి. ఆ మంత్రివర్గముల వ్యవహారపద్ధతుల చూచినయెడల ప్రోత్సాహకరముగ నేయున్నది. ఇదంతయు ఇంతవరకు కన్పడిన అనుభవమును బట్టి చెప్పవచ్చును. కొన్ని అల్ప సంఖ్యాక సంఘముల క్షేమలాభములను వమ్మొనొర్చకుండా గవర్నరులున్ను, మంత్రులున్ను యీరాజ్యాంగ చట్టములోని నిబంధనలమేరకు లోబడి నిత్యకృత్య పరిపాలన సాగించుట సుసాధ్యమేయగును.

## భూమిశిస్తు విచారణ సంఘము.

అనధికార సభ్యులు, అధికారసభ్యుల అభిప్రాయములు భేదించుట.

ఈవారమున యీసంఘముసమావేశమాయెను. పంటలలో వచ్చులాభములో శిస్తు నాల్గవవంతుకంటె మించి వుండకూడదను పద్ధతిని అనధికారసభ్యులునూచించిరి. ఈపద్ధతి బర్మాలో యున్నది. ఇండియాలో కొన్నిప్రదేశములలోకూడ కలదు. మన మద్రాసు రాష్ట్రమున మాత్రమే పంటవలన లాభంలో సగభాగం భూమిశిస్తుగ నున్నది. నాల్గవవంతును మించియుండకూడదని టాక్సేషన్ విచారణ సంఘమువారు శిఫార్సు చేసియుండిరి.

శిస్తు ముజరా యొసంగుటకని ప్రస్తుతము ప్రత్యేకించిన రు 75 లక్షలు చాలదని వీరి అభిప్రాయము. 1914 సం॥ తరువాత రీసెటిల్మెంటు చేయబడిన 24 జిల్లాలలో 16 జిల్లాలకు ఈ మొత్తము ముజరా యిచ్చుటకు చాలదు. మాగాణి పొలమునకు 16¼% మెట్టభూములకు 12½% శిస్తు. వీటికి శిస్తు ముజరా యిచ్చుటకు 55 లక్షలు పట్టును. మిగతా 20 లక్షలు 24 జిల్లాలకు పంచిన రు 1-కి 8 పైసలవంతున ముజరా వచ్చును. అందుచే ఈ పద్ధతి ఒకే సంవత్సరమునకు వీలుకాని పక్షమున కొన్ని సంవత్సరములలో ఆచరణయోగ్యము చేయవలెనని పై సంఘంలోని అనధికార సభ్యులు శిఫార్సు చేసిరి. ప్రతిసంవత్సరం వచ్చే రాబడి పైన ముజరా యొసంగుటకు ఏర్పాటుచేయు సంవత్సరముల పరిమితిపైన ఫలితము ఆధారపడి యుండును.

ప్రస్తుతము రీసెటిల్మెంటు పనులు నిలిపివేయబడు చున్నందున పంట నిలువలో ¼ వ వంతు భూమిశిస్తు వుండవలెనని సూచించుట లాభము లేదనియు, నిష్ప్రయోజనమనియు, కమిటి అధ్యక్షుడును, ప్రభుత్వ సభ్యుడును తెలిపిరి. ఈ కమిటీవారు శిస్తు పరిమితి నిర్ణయించకుండ ఆపని శాసన సభలకే విడచి పెట్టుట మంచిదని అభిప్రాయపడిరి.

సంఘ సమావేశము మరల జూలై 8 తేది జరుగును.

## అబిసీనియాలో 6 సం॥ల ప్లాను

అబిసీనియా అభివృద్ధికై ఇటలీమంత్రివర్గమువారు 6 సం॥లప్లాను నొకటి 21 తేదీన ఆమోదించిరి. దేశమంతటను రోడ్లువేయుట, ప్రత్తిపంటను అభివృద్ధిచేయుట, మున్నగుపనులు యీవిధానమునందు గలవు. ఈ 6 సం॥లలో 1200 కోట్లు లీరాలు (94 లీరాలు 1 పౌనుకు సమానము) వ్యయపరుపబడును.


## నెల్లూరు పర్మనెంటు ఫండు, లిమిటెడ్.

యీఫండులో ఒక సంవత్సరము పర్మనెంటు డిపాజిట్లు రు. 100/-లకు సంవత్సరం 1 కి రు. 4—0—0 లు వడ్డి యిచ్చేమరదుపైన తీసుకొనెదరు. యితర వివరములు ఫండు ఆఫీసులో ఆఫీసువేళలలో తెలుసుకొనవచ్చును.

బి. ఆదిశేషయ్య,
సెక్రెటరీ.






లోధ్ర

గర్భాశయ రోగనివారిణి

స్త్రీలఆరోగ్య సౌభాగ్యములకు.

కేసరికుటీరం-మద్రాసు



సంగీత పాఠకులు
డ్రామా యాక్టర్లు సేవింపదగిన

### గంధర్వ కిన్నర స్వరామృతం

గానకళ నభివృద్ధికి దెచ్చుటయందీ మందు అమృతతుల్యం, ఆశిత కల్పతరువు. మృదుమధుర స్వరగాత్రసంధాయిని బొంగురుగొంతుక కలవారి పాలిటి కల్పవల్లమై ఆశ్చర్యకర్యమగు కోకిలస్వరమును గూర్చుటయందు దీనికిదియేసాటి. వేయేల ఇదివాడిచూచి ధన్యులుగండు. గుణము లేదని ఋజువుపరచిన డబ్బు వాపసు చేయబడును. 15 దినములకు సరిపడు డబ్బా 1-కి రు 2—0—0.

(పోస్టేజీ ప్రత్యేకం)

శ్రీవాణి అండ్ కో, అల్లీపురం,
వాల్టేరు ఆర్. యస్.



### "తెలుగులా" బుక్కులు.

| | |
|---|---|
| ఎస్టేటుల్యాండు ఆక్టు (యినాములఆక్టు) దావాలు, పిటీషనులు, కాలము, తెలుగు పెద్యూల్లు చేర్చి- | 1-4-0 |
| ఋణపరిష్కార చట్టము కొత్త ఆక్టు | 0-5-0 |
| మోటారుబండ్ల చట్టము | 0-6-0 |
| గ్రామకోర్టుల చట్టము 1937 వరకు సవరణలు సివిల్ క్రిమినల్ చేర్చి- | 0-8-0 |
| రిజిస్ట్రేషన్ ఆక్టు- | 0-12-0 |
| హిందూలా సారాంశము- | 0-8-0 |
| ఆస్తిట్రాన్స్ఫర్ చట్టము- | 0-8-0 |
| ఫ్యాక్టరీ ఆక్టు | 1-0-0 |
| సివిల్ ప్రొసీజరుకోడ్డు (1937 సం॥ సవరణ కేసులతో 600 లు- | 8-8-0 |

తెలుగులా రిపోర్టులు ప్రతినెల 1,15, తేదులయందు బుక్కులుగా వెలువడును. అన్నిహైకోర్టుల క్రిమినల్సులు తీర్పులు, కొత్త ఆక్టులు జి. ఓ. లు ప్రకటించబడుచుండును.

సంవత్సర చందా 8-0-0

మేనేజరు,
తెలుగులా జర్నలు ఆఫీసు, నెల్లూరు

## చేనిగుంట రైతుల దుర్భరస్థితి.

వెంకటగిరి ఎస్టేటువారి వాగ్దానభంగము.

చెరువుల గుంటలు.

యీ చెరువుల గుంటలు అన్నికలిసి విస్తీర్ణము మాత్రం సుమారు 265 యకరములవరకు కలిగి యున్నవి. యీ చెరువులక్రింద మాగాణి 900 యకరములకుపైగా నున్నది. చెరువులకట్టి వరవ కాల్వలు లేవు. పురాతనముగానుండిన వరవలు కూడా తిరుపతి దేవస్థానంవారు వారిచెరువులకే త్రిప్పుకొన్నారు. విచారించేవారుకేరీ! పైగను నీళ్లు కావలెనా అను అధికార్లే! కిస్తుమాత్రం కఠినపన్ను ధమతో వసూలు కావలెను.

శాశ్వతపట్టాబంది జరిగిన 1328 ఫసలీ మొదలు 1346 ఫసలీవరకు 24 సంవత్సరములు అయినవి. రైతులవల్ల సంస్థానంవారు వసూలు పరచుకొన్న కిస్తుమొత్తం రు 166150-0-0 లు.

రిపేర్లు

యిప్పటికి 14 సంవత్సరముల నాడు చెరువులు హీనస్థితిలోనుండ రైతేఅధికార్లు రైతేయోద్ధును అపాయకరమని అవసరపెట్టినందున్ను సుమారు రు 2500/లు వరకు పట్టేపని తూమురిపేర్లు జరిగించినారు. యింకను అప్పుడప్పుడు, చిల్లరపనులకు మట్టిపనికి అదిమొదలు యిప్పటివరకు సుమారు రు 1500/లు పనిజరిపించినారు. మొత్తం రు 4000 వాల్లవేలరూపాయలకు మించిన రిపేర్లు జరిగియుండలేదు. రైతులు యిప్పటివరకు అయికమత్యములో యుండి ప్రతిసంవత్సరము యేదోకొంత పట్టి చేయుచుండినందున చెరువులకట్టలు గనిమలుగానైనా యేర్పడి చెరువులు అని కనబడుచున్నవి. ప్రతిసంవత్సరం కిస్తులవసూలుకువచ్చు ప్రతిఅధికార్లున్ను శ్రీ శ్రీ కుమారరాజాగారున్ను, శ్రీ శ్రీ మహారాజ కుమారుగారున్ను, నీటి ఆధారముకు పాములకాల్వ లేదా కలిచేటికాల్వ, వీటికి అడ్డముగా బోదకట్లుకట్టించి చెరువులు రిపేరీచేయించి నీటివసతి తప్పక కల్గింతుమని చెప్పి, కిస్తులు మాత్రం వసూలుపర్చుకొని పోవడమేకాని, నీటివసతిని కల్గించినవారుకారు. శ్రీ శ్రీ మహారాజ కుమారుగారు 1346 ఫసలీకి యీ గ్రామానికి కళ్లెవక్ యిప్పిస్తాను, యేటికాల్వల నీటివసతి కల్పించేవరకు యీకళ్లెవక్ ప్రతిసంవత్సరం యివ్వబడును, అని ముమ్మారు శెలవిచ్చినారు గాని యింతవరకు యేవుత్తర్వులు జరిగించివుండలేదు. కిస్తువసూలెంత? చేసిన రిపేర్లెంత? నీటివసతులెంత? చెప్పినవాగ్దానములెంత? యిక రైతులను బాగుపర్చడమెంతో? చదువరులే గ్రహించవలసి వున్నది.

పట్టాలతకరార్లు

1333 ఫసలీ సర్వే సెటిల్మెంటునుసరించి శరతాలైన పట్టాలకు రైతులు వప్పుకోక తకరారు పెట్టియున్నను రైతుల ధనాభావముతో నిర్లక్ష్యముకొలంకే ఓడిపోయినందున రైతులమీద వేలకొలది రూపాయలకు డిక్రీలు గాబడి అప్పటినుంచి యిప్పటివరకు సదరుడిక్రీల బాధలవల్లను యీవలకిస్తులు చెల్లించకలేక సుమారు రెండు వందల యకరపు లకు రివిన్యూ సేల్ యాక్టుముల క్రింద సంస్థానంవారే కొనుగోలు చేసియున్నారు. యీభూములకు కిస్తు వెయిన్ని రెండువందల రూపాయలకు మించియున్నది. సదరుభూములు రైతులు వదలుకున్నను, కిస్తులు రైతులమీద డిక్రీలుపొందుతూ

కాంతవరకు చెరసిస్తులవల్ల వసూలు చేయుచున్నారు.

### పాగుబడిచేయు శక్తిలేని వారాల్లు

పాగుచేయు శక్తిలేక యిప్పటివరకు రివిన్యూ సివిల్ యాక్టుముల కూడా కాకుండా సిట్టుములో చేసుకుండి సదరుభూముల కిస్తులకై రైతుల నిర్బంధము మాత్రం చేయుచుండు పన్నులు సుమారు వెయ్యిరూపాయలకు మించియుండును. ఈ 1333 ఫసలీలో సెట్టిల్మెంటు లెక్క గావచ్చిన రు 7625/-లకు యిప్పటివరకు ప్రతిసంవత్సరం వసూలు కాకుండా నిల్చిపోయే రివిన్యూ సివిల్ సిట్టుములో నావారుపద్దుల మొత్తం రు 2200 ల్కు మించియుండునని తోచుచున్నది. శేషం రు 5425 లు కిస్తులు చెల్లించలేక రైతులు శేల్కారపత్రికైర జీవన్మృతములకలె వున్నారు. నానాటికి క్షీణిస్తూ రైతు అభివృద్ధికి పెట్టుబడ్లు సంపాయించుటకు వీలులేక, అప్పయిచ్చువారులేక, అటుయిచ్చినను చెల్లించుటకు శక్తిలేక పరపతిసంఘములో అప్పులబడి, అనేక తిప్పలతో వారిక, నానాఅవస్థలు పడుచున్నారు. వీరికి సహాయముచేయువారు భూతద్దముగా కనపడరు. యిరువైనా వీరు పను అవసరంమాని సహాయము చేయతలచి, దయాదాక్షిణ్యములతో, దున్నుకొనుటకు యెద్దులు విత్తనాలు సహాయముచేసినను, అప్పులే ఆయుద్ధను పండినపంటను చరసిస్తులు చేసి యాలం చేయుచుండుటవలన యెట్టివారు సహాయపడుటలేదు. అందువలన పాగుబడిచేయు శక్తిలేని వారాల్లు ప్రతిసంవత్సరం యొక్కువగు చున్నారు. యిప్పటికి సుమారు 30 లేక 40 కుటుంబముల వారు భూములు యిండ్లు వదలి పని వున్నాను దగ్గర యితరగ్రామాలు చేరి కూలినాలికేసి జీవించుచున్నారు.

—ఒక రైతు

## ఆంధ్రసభ—నెల్లూరు.

ప్రస్తుతము సభకు తటస్థించియున్న సంక్షోభము తొలగించుటకు మార్గముల నిరయుటకును, సభ్యులఉపస్థితులగుహార్చి చర్చించుటకును, 1937-38 సంవత్సరమునకు కార్యనిర్వాహకవర్గము వారి నెన్నుకొనుటకును ఈనెల 27-వ తేది ఆదివారము 7 గంటలకు ట్రంకురోడ్డునందలి సభాభవనమున అత్యావశ్యకముగా ఆంధ్రసభాసభ్యుల సభ జరుగనున్నదిగాన సభ్యులందరును విచ్చేయ ప్రార్థితులు.

నెల్లూరు. 22—6—1937 } కె. నారాయణరావు.

## కర్షకమహర్షి శ్రీ ద్వారపరెడ్డి అప్పలనాయుడుగారు

(4 వ పేజీ తరువాత)

(శ్రీకృష్ణ భగవానుడు.)

అని గద్దించి చెప్పి నీ కాంతారవళియు విని వెలువడవలెనని యుండి గ్రంథరచన కారంభించుచుండిరి మహా పరమపావన శ్రీ వివేకానందునకై బలెకొన్ని విషయములు నిబంధనలను చేర్చవలసి వచ్చెను. గుర్వాజ్ఞానుసరించి వీరు దీర్ఘాలోచనతో లలితాంధ్రవాణి పరమోపాసనయందే యేకాగ్రతతో సకలశాస్త్ర పరిశ్రమను చేయుచు కవితాసిద్ధింబడసిరి. ఆంధ్రగీర్వాణాంగ్ల హిందీ భాషలయందు వీరుపరిశ్రమ ముగ్గించుచు గాంచిరి. వీరు గ్రంథములను రచించిరి. వానిలో వీరిచే రచింపబడిన గ్రంథత్రయములోని పద్యరత్నములు వీరు చూపిరి. ఇప్పుడు నిష్కాములైన వీరు గ్రంథరచనకు కొన్ని నియమము లెనసిరి. భార్యా వియోగము పొందిన తరువాత రచన కారంభించి మూడు నెలలలో నించుమించుగా 4500 గద్యపద్యములుగల శ్రీకృష్ణభగవద్విజయము అను గ్రంథము ప్రథమభాగమును బూర్తిచేసిరి. వీరి రచనాకౌశలమును బలుపుకు పలుమాటలు చెప్పవలెను. మహాత్ములకు వీరు తగియున్న వారేకాని యట్లుకాచో వీరు పరిహాసము చేయుదురు. శ్రీ లలితాంధ్రవాణియే యీ గ్రంథమును లోకమునకు ప్రసాదించెననియు, నందుతాను నిమిత్తమాత్రుడననియు వీరు చెప్పుదురు. నేటి కవిపుంగవుల ప్రభావమును దన గ్రంథరచనకు సహకారి గాయున్నవనియు కూడా చెప్పుదురు. గుర్వాజ్ఞనుసరించి వీరు తనచరిత్రమును ప్రకటింపనియ్యకొనరు. కాని వీరి యీ గ్రంథరాజమును చిలకించిన మహాత్ములు వీరి యదృష్టశక్తికి బహుమాశ్చర్య భరితులు కాకపోరు. భారతి సాహిత్యసరస్వతికి ఈగ్రంథరాజ మొక నవీనాలంకారమనుట యతిశయోక్తి కాదు; కేవల మస్థిపంజరమైయున్న యీ వ్యక్తి హృదయకుహరమునుండి యీగ్రంథరత్న మెట్లుద్భవించబడియెననియు నొక్క మనుజమాత్రుని బుద్ధి యింతవరకు పరిణతి గాంచెనాయనియు సందేహమగుచున్నది. ప్రపంచమున కేమిగొన్న ప్రాచీనాధునిక విజ్ఞానమూర్తులయు, విమర్శకులయు, భక్తులయు, జ్ఞానులయు, కవులయు, బుద్ధిమంతులయు, దేశనాయకులయు, బలహాచార్యులయు, గ్రంథోత్తములయు వీరు వారివారి సర్వసత్తలయు మహాసారము నాకర్షించికొనియే వీరిబుద్ధి యిట్లు పరిణతి గాంచెనేమోయని మాత్రము యూహింపనగుచున్నది. ఈగ్రంథప్రాశస్త్యమునుగూర్చి సమర్థులగువారు కేయిపుటల పెద్దగ్రంథము వ్రాయగలరు. కాని అది నావంటియల్పజ్ఞుల పనిగాదు.

ఈ మహామహాభావునిపై ఇట్లు కొన్నిగూర్చి వ్రాయ నిచ్చకొనెదను.

"రామాయణమును సుమారు కర్షకుడు వాగ్లోకమున కనువారు చక్కగా మహాభాగ్యంలని సుమారు 500 గద్యపద్యములతో గవి ప్రభావమును, కవితాపద్ధతిన్ని, సుమారు 1200 గద్యపద్యములతో మూలగ్రంథార్థమును తెలిపి రాజా—ప్రజలకు ధర్మమునుం సుమారు 1100 గద్యపద్యములతో కర్షకపుంగవుని కృషిప్రాశస్త్యమును, సుమారు 1000 గద్యపద్యములతో ఉపాధ్యాయుల అధికృతమును విద్యాప్రభావమును, మరియు 7, 8 వందల పద్యములతో స్త్రీలనుగూర్చియు, నాడిమాం ధసోదరులనుగూర్చియు, గ్రామధర్మంబులను గూర్చియు, దైవభక్తినిగూర్చియు చేర్చి యీకర్షక మహర్షి గ్రంథమును బూరించెను. సుమారునాల్గు వేలకెండ్లనాటిసంస్కృతిగ్రంథమునకిది యాంధ్రీకరణము. ఇందుల నాలుగును గూర్చును అత్యద్భుతములు; కవులకు గర్హకులకు, ఉపాధ్యాయులకు, దేశభక్తులకు రాజులకు, భక్తులకు, చరిత్రకారులకు దర్శనీయజ్ఞానపులకు నివేదనము; ఈగ్రంథరత్న మందుమాప్రమాణమునకును, భేదబుద్ధికిని దావులేదు.

పాఠకమహాశయులారా మన జమీన్ రైతు పత్రికాధిపతులగు శ్రీ వెంకటరామానాయుడుగారు ఆంధ్రలోకమునకు చిరపరిచితులు. వీరి దేశభక్తియును, త్యాగమును, ఔదార్యము, ఆదర్శప్రాయములు. వీరు కర్షకకార్యోద్ధరణమునకై యేవస్త్రములను ధరించియున్న మహాపురుషులు. ఇట్టి వీరు దీనులయొక్కయు దక్కినయాంధ్రసోదరులయొక్కయు విజ్ఞానాభివృద్ధికై శ్రీకర్షకమహర్షిగారి అమూల్యగ్రంథమును వేడికొనుటను శ్రీవారు ప్రతిఫలము నాశింపక పత్రికారము ముద్రించు దమగ్రంథరాజమును చిన్నచిన్న భాగములుగా ప్రచురింప నియ్యకొనుట దేశభాషాగ్రంథవినావిత్రోద్యము. వచ్చేవారము నుండియు శ్రీకర్షకమహర్షి దివ్యగ్రంథభాగములు చిన్నచిన్న విమర్శలతో నీపాఠకులు యందించబడి యున్నవి. కావున పత్రికాధిపతిగారియొక్కయు శ్రీకర్షకమహర్షి గారియొక్కయు ఔదార్యమును త్యాగమును పురస్కరించి విచారించి యీపత్రికాప్రచారమునకు తోడ్పడియును శ్రీకర్షకమహర్షిగ్రంథ ముద్రణమునకు చేయూతనిచ్చియు కృతార్థులగుదురుగాక యని ప్రార్థించుచున్నాడను. భాగ్యాతిశయమునున్న ఈపత్రికాపత్రికను బోషించు భార మాంధ్రులందరియందును,ముఖ్యముగా రైతు సోదరులందరియందును గలదని విన్నవించుచున్నాడను.

తే॥ రైతుసోదరుడా లేవవయ్య! గొనుము!
ప్రీతి వెలయంగ మా జమీన్ రైతు పత్రి
కాదరము; నీకు నీభావి కార్యములను
దెలుపుచుండు నీయది నీకు దెలియునట్లు!

### ఇండియాలో బొగ్గుగనులు

10000 లక్షల టన్నుల బొగ్గు సప్లయిచేయగల బొగ్గుగని అస్సాములో కటియక్‌గాలో కొంచెదగ్గర కనుగొనబడెను. సిలిహేటు మరికొన్ని ప్రదేశములందుకూడ మరికొన్ని బొగ్గుగనులు కనుగొనబడెను.

అమెరికాలో స్త్రీల అభివృద్ధికై ఒక పాఠశాల స్థాపించబడుచున్నది.

హాంకొండలో నాట్యం [illegible] యుండుటకు ఉత్తర్వుకు తొలగించుట [illegible] సంపూర్ణ సాహిత్యపు తెలియుచున్నది.


## మదనకామేశ్వర లేహ్యాం




బలహీనుల పాలిటి సంజీవి. మేహము, నరాల్బలహీనత, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగువాటిని పారించి మంచిబలమును, కాంతిని వీర్యవృద్ధిని గలిగించు వరప్రసాదము. 2 డబ్బీలు వాడాలును. 20 తులముల డబ్బీ రు. 1—4—0.

రోజాషమ్, రె[illegible]యి

[illegible] గర్భవాయు వి ముఖ్యమును తగ్గించు కాలుసున్నమును చక్కగా కలిగించును. 15 తులముల డబ్బీ రు.0—10—0 ఇంకా అనేక ఔషధములు గలవు. కోరిన క్యాటలాగు యుచితముగాపంపబడును. పోస్టుఖర్చులు ప్రత్యేకము.

పి. శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిచేలు—నెల్లూరు జిల్లా.

# రైతు సేవాదళములు స్థాపించవలెను.

## ఆరవ ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభ

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి గారి అధ్యక్షోపన్యాసము.

(గతసంచిక తరువాయి.)

### ఋణములు

ప్రభుత్వమువారి ఋణవిముక్తి చట్టాలు, ఋణదాతల నిరంకుశత్వమునుండి కాపాడలేకపోవుట ప్రత్యక్షముగ చూచుచున్నాము. కాన మనమే మేల్కొని మన ఋణముల గడ్డుతీయు ఆశయములను తయారు చేసుకొనుటకు, మన ప్రతినిధుల ద్వారా తీవ్ర ఆందోళన సాగించవలసియున్నది. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారు రైతు ఋణవిముక్తికై కొన్ని సూచనలు కరపత్రం ద్వారా ప్రకటించారు. ఆ సూచనల ప్రకారం, ఋణవిముక్తి శాసనంగా చేయబడుటకు మనము తీవ్రాందోళన సాగించవలసియున్నది.

శాసనము వచ్చువరకు ప్రభుత్వంవారు వెంటనే "మారటోరియం" ప్రకటించవలెనని ప్రభుత్వమును ఒత్తిడి చేయవలెను.

### మనపన్నుల విధాన మెట్లుండాలి?

మనదేశ రైతు తన ఆదాయంలో దాదాపు నూటికి 20 వంతులు పన్ను చెల్లించుచున్నాడంటే నేటి నాగరిక ప్రభుత్వాలలో ఏ ప్రభుత్వంమునూ లేని హెచ్చుపన్ను చెల్లించుచున్నాడన్నమాట. తాము ప్రభుత్వము వల్లపొందు సౌకర్యం ఇతరదేశీయ రైతులందరికన్న అనేకరెట్లు తక్కువయని ఆయాదేశ రైతుచరిత్రలే సాక్షి. ప్రస్తుతమున్న శిస్తువిధానము మారినగాని పన్నులభారం తగ్గదు.

పన్ను అనునది ప్రతిపాదని కుటుంబపోషణ వృత్తిఖర్చులుపోను మిగిలిన ఆదాయమునుండి ఆదాయపు అభివృద్ధి ననుసరించి పన్ను విధింపబడవలయును. అందువలన చెల్లించగల భాగ్యరైతులపన్ను హెచ్చుట, పేదరయితులకు పన్నులభారము తొలగుటయగును. అప్పుడే మనపన్నుల భారం తగ్గుతుంది. అంతేగాని తాత్కాలికంగా రూపాయికి ఏ నాలుగణాలో రిమిషను పొందినంతమాత్రాన మనము పన్నుల పిశాచము నుండి తప్పించుకొన జాలమని దృఢముగా విశ్వసించండి!

### లంచగొండితనము

అందరూ మనపై ఆధారపడియున్నప్పటికీ మనలను పశువులుగా భావించి, తాలూకాబంట్రోతు లగాయతు పెద్దయుద్యోగుల వరకు మనలను బెదరించువారే. ఓవర్సీరుగారి ముడుపు చెల్లించకపోతే వ్యవసాయం మానుకోవాలి. ఇట్లే ప్రతిపనికి యేఅధికారినైనా దర్శించవలెనన్నా, ఆయా సంబంధించిన వారలకు కట్నాలు చెల్లించనిదే మనపని కొంచెమైనా నెరవేరదు. ఏటి మను పెట్టుకుంటే దానితోపాటు ముడుపులు చెల్లిస్తుంటేనే తప్ప, పైవారి కాగుల నోటీసు లోపలికి వెళ్ళుటగాని, ఉత్తరువు వచ్చుటగాని జరుగదు. ఈ పరిస్థితి లంచగొండితనం పోగొట్టాలంటే, అలంకారం పోగొట్టుకొని ప్రతిపనియు, మన సంఘముల ద్వారా సాధించుటకు ప్రయత్నించుటయే మనకు కర్తవ్యము, శరణ్యమని నమ్మండి.

### మన నిర్మాణ కార్యక్రమము

(1) సంఘనిర్మాణము, (2) ఉపవృత్తుల ప్రోత్సాహించుట, (3) రైతాంగ విద్యాలయముల స్థాపన, (4) గ్రామ సేవాదళముల నేర్పాటుచేయుట, (5) ఇప్పటి వ్యవసాయ పద్ధతుల్ని సహకార పద్ధతులమీద జరుగునట్లు చూచుట, (6) నూతన శాస్త్రపరిశోధనల ననుసరించి మితవ్యయముతో అధిక ఆదాయమును వ్యవసాయవృత్తి వలన పొందచూచుట (7) సాగుకు వీలయిన బంజరు భూమిని ఇప్పటి వ్యవసాయ పద్ధతుల మీద భూవసతులు లేని వ్యవసాయకూలీలకు కౌలుదారులకు, యిచ్చి దేశములో ఆహార యుత్పత్తిని అధికముచేయుట.

### సంఘ నిర్మాణము

మనము చేయవలసిన నిర్మాణ కార్యక్రమములో ప్రథమమును, అవశ్యమును చేయవలసినది మనసంఘ నిర్మాణము. మన బాధలు పూర్తిగా తొలగవలెనన్నా యీదేశమున కార్మిక, కర్షక రాజ్యస్థాపనము చేయవలెనన్నా సంఘమే శరణ్యము. రైతులందరూ అన్ని దేశములలోను తమసంఘ లాభము గుర్తించి, సంఘబలమువలన తమ సౌకర్యములను పొందగలుగుచున్నారు. మనదేశములోని రైతులు కూడ సంఘముల లాభములను, యుపయోగములను గుర్తించిరి. అన్ని రాష్ట్రములలోను, కర్షకసంఘములు ఏర్పడినవి. 1928 లో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము వేసిన విత్తనము నేటికి దేశమంతా వ్యాప్తిచెంది ఫలించింది.

ఆంధ్ర రయితుల దీక్ష, పట్టుదల, సంఘశక్తియే రైతుయుద్యమానికి మార్గదర్శమైనది. కాని మన రాష్ట్రమువందలి రయితు లింకను మత్తును పూర్తిగా విడనాడలేదు. సంఘములయితే ప్రతి జిల్లాయందును స్థాపించబడినవిగాని, అవసరమునకు తగినంతగా, కార్యసాఫల్యతకు తగినంతగా సభ్యుల సంఖ్య పెరుగుట లేదు. సంఘబలము సంఘసభ్యుల సంఖ్యాధిక్యతను బట్టియు సంఘసేవకుల కార్యదీక్షను బట్టియు నుండును.

కాన సోదరులారా! భూమిపై నాధారపడు ప్రతివారు ప్రతి స్త్రీ పురుషుడును రైతుసంఘములో సభ్యుడుగా చేరాలి. రయితుసంఘములో సభ్యుడు గాని రయితు లేడనిపించాలి. సంఘములేని గ్రామ తాలూకా, జిల్లా లేదనిపించాలి. గ్రామములో గవర్నమెంటు ప్రతినిధులుగా యుండి గ్రామపాలనాధారములు కొంతవరకు వహించుచున్న మునసబు కరణములు నేటుల పై అధికారుల యుత్తరవులకు విధేయులైవర్తించుచు గ్రామములో చీమచిటుక్కుమనిన, చటుక్కున, పైఅధికారులకు తెలుపుచు, వారితో ట్లాటుతో గ్రామపాలనా నిర్వహణాధారము నిర్వహించుచున్నారో గమనించుడు. నేటి కాంగ్రెసుకింత బలము ఎట్టి సంఘనిర్మాణమువలన కట్టుబాటులవలన, సంఘసేవవలన కలిగినదో మీరు ఎరుగరా! మనసంఘము శక్తివంతము కావలెనన్న గ్రామ రయితు సంఘసేవకులు మొదలు అఖిలభారత సంఘ సేవకులవరకు తమధర్మములను సంశిక్షితులై నిర్వహించుచూ రయితుల అనుదిన యిబ్బందులను గురించియు వారి హక్కులను గురించియు ఇతర దేశాలలో జరుగుచున్న పోరాటములలో గురించియు పత్రికలద్వారాను, సంఘములద్వారాను వారికి ఉచితప [illegible] చుండవలయును. రైతు సేవకులుగా నుండువారు అసూయ అహంకార వ్యక్తిగత ద్వేషజనితములగు గ్రామ పార్టీలందు పాలుగొనకుండ వీలయినంతవరకు వాటిని అరికట్ట ప్రయత్నించుచుండవలయును. అఖిలభారత, రాష్ట్ర, జిల్లాసంఘ యుత్తరవులను వెంటనే గ్రామములలో అమలుజరిపించాలి. తమసంఘ కార్యక్రమములను పై సంఘములకు తెలుపుచు పైసంఘముల కార్యక్రమము తెలుపుకొనుటకు అలవాటుపడవలయును. ప్రతిగ్రామములోను పదిమందికి [illegible] తక్కువగాని సభ్యులతో సేవాదళములను స్థాపించవలయును. కనీసము సేవాదళమువారు వారమునకు ఒకతూరియైనను రయితు పాటలతో నగరసంకీర్తనలు చేయవలయును. కనీసము తాలూకాకొక రైతాంగవిద్యాలయమునైనను స్థాపించవలయును. స్థాపించి కార్మిక, కర్షక, యువకులకు కార్మిక కర్షకులసేవించు విధానముందు సంవత్సరమునకు ఒకమాసము గోబాలైనను శిక్షణ యివ్వవలయును. ప్రతి సంవత్సరము ఆగష్టు, నవంబరు నెలలమధ్య కనీసము ఒక నెలరోజులైనను తాలూకా రైతుసంఘమువారు [illegible] ఒక రైతు సేవాదళము బయలుదేరదీసి రైతుల హక్కులు యిబ్బందులను గూర్చి ప్రచారముసాగింపాలి. రైతుయువకులందరు వందలకొలది సేవాదళములందు సభ్యులగావాలి. వారిత్యాగ సాహసముల మీదనే దీక్ష, కార్యనిర్వహణమీదనే మన సంఘబలం మహాభావికి ఆధారపడి యున్నదని గ్రహించి యువకులను ప్రోత్సాహించాలి. వారికి సర్వవిధముల తోడ్పడాలి. రయితు రక్షణ నాదాలను, రైతు దినోత్సవములను రయితు లందరు జరుపునటుల రైతు సేవకులు కృషిచేయవలయును. సంఘబలము మీదనే మనబలం ఆధారపడి యున్నదని విశ్వసించి వర్తించగోరుచున్నాను. ఇతర రోజులలో మన వ్యవసాయ వృత్తికి అనుబంధవృత్తిగా ఉపవృత్తులను అనగా తేనెటీగల పరిశ్రమ [illegible] గృహపరిశ్రమలను ప్రోత్సహించవలయును. భూమి చిన్నచిన్న చీలికలక్రింద విభజింపబడి పోవుటవలన రైతుకుగల భూమియాజమాన్యమునకు [illegible] పలుతావులందుండుటచే [illegible] అధిక వ్యవసాయఖర్చులను, అసౌకర్యములను, మనము ముఖ్యముగా గుర్తించాలి. ప్రభుత్వమువారు పంజాబులో గావించినటుల విఖండములను కలుపు శాసనములను చేయునంతవరకు మనమైనను, గ్రామరైతు సంఘములలోనున్న సభ్యులందరైనను, అటుల చేసుకొనినచో స్వల్పఖర్చులమీద అధిక ఆదాయమును పొందగలుగుటయే గాక నూతనశాస్త్ర పరిశోధన ననుసరించి కృషిచేయుచో అధిక యుత్పత్తినికూడ చేయగల వారము కాగలమని నమ్మండి.


వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్యులవారి
**జీవామృతము**
బలహీనతలవలన జనించు దుర్భరలను అటంకపరచి దేహమునకు ఆరోగ్యము, రక్తశుద్ధి, నరములకు పటుత్వము, కండపుష్టిని, మనోబలమును, తేజస్సును, జ్ఞాపకశక్తిని వృద్ధిపరచుటకు ప్రసిద్ధిచెందిన వాజీకర రసాయనము.
పెద్దబుడ్డి రు. 3-4-0 చిన్నబుడ్డి 1-12-0

**బాలభాస్కర**
బిడ్డల
లివర్ అండ్ స్ప్లీన్
వ్యాధులు పోగొట్టుటకు, రాకుండచేయుటకు సిద్ధౌషధము. అనేకమంది డాక్టర్లచేతను, ఇతరులచేత వాడబడి దీనిమహిమ తెలుసుకొనికొనియాడిరి.

**శశివిలాస్**
సర్వ జ్వర నివారణి.
శశివిలాస్ వలన మలేరియాజ్వరము, బల్లలతో కూడిన జ్వరము, సన్నిపాతజ్వరములు అతిశీఘ్రకాలములో పోగొట్టును.
నెల 4 ఔన్సులు రు. 1-0-0
2 ఔన్సులు అ. 10 1 ఔన్సు అ. 6
అన్నిచోట్ల దొరుకును.
కేటలాగుకోరువారికి ఉచితము.
ఆయుర్వేదాశ్రమము
స్థాపితము 1898, మదరాసు.
ప్రొప్రైటర్లు:- సి. సుబ్బారావు అండ్ సన్స్
కెమిస్ట్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు.

# సమస్త గ్రంథములు
సంస్కృతము (నాగరి, తెలుగు)
ఆంధ్రము
హిందీ
ఇంగ్లీషు భాషలలోను,
కాలేజి స్కూలు టెక్స్టుబుక్కులును,
అన్నివిధములైన స్టేషనరీ వస్తువులును,
చౌకధరలకు మాయొద్ద దొరకును.
—విద్యార్థులకు మంచి అవకాశము.
నాథం అండ్ మూర్తి
బుక్ సెల్లర్సు
ట్రంకురోడ్డు, నెల్లూరు.

# రైతు బాగుపడాలంటే యేమి చేయవాలి?

## ఆదాయానికి మించిన ఖర్చు చేయకూడదు.

## పొదుపు నేర్చుకోవాలి.

నేడు ఎక్కడ పట్టినా, ఏమూలచూచినా, రైతుకు పండేపంటచాలడం లేదనీ, కర్చులకు కిస్తులకుకూడా ఫలితము సరిపోవడం లేదనీ ఘోష బయలుదేరివుంది. రైతు ఇంకా నానాటికి నాశనమై పోతున్నారు. ఇంట్లోవుండే బంగారమంతా తెక్కలువచ్చి ఎగిరిపోయింది. భూమి బ్యాంకు పాలు కార్లఖరం కాచొచ్చింది. కోఆపరేటివ్ సొసైటీలో తెచ్చినబాకీలు చెల్లించలేక చేతులు వెల్లకిలవేస్తున్నారు. కాని యీలా అవస్థపడు చుండినా తనచేతనైనంత మటుకు బాగుపడ డానికి ప్రయత్నించడంలేదు. తన ఆదాయమెంతో ఖర్చు ఎంతో ఆలోచించడంలేదు. ఆదాయానికి మించినఖర్చు పెడుతుంటే తాను ఏలాగు కొన్నాళ్లపాటు సుఖంగాజీవించి ఆస్తిపాస్తులు పోకుండా వుండుకోవాలన్నో అతనికి తోచుటలేదు. ఆదాయం ఎప్పుడుతగ్గిందో దానాసాహి కర్చు తగ్గించు చేసుకోనక పోయినచో ఎన్నాళ్లు అప్పులుతెచ్చి కర్చుపెట్టగలడు! అప్పుమటుకు ఎన్నాళ్లు పుట్టుతుంది!

కాన రైతు ముఖ్యంగా గమనించవలసిన విషయం యేమిటంటే తన ఆదాయ వ్యయములకు లెఖలు పెట్టవలెను. ఏఏవిధంగా ఎంతఖర్చు తగ్గించుకోనవచ్చునో ఆలోచించవలెను. లెఖ పెట్టి లేనే గాని యీవిషయాలు మనసునకు రావు. శుభకార్యములు వగైరా కార్యములలో జంబాలకు పోయి అనవసరముగ పెట్టుకర్చులు తగ్గించుకోనవలెను.

పట్టణములకు దగ్గరనుండు పల్లెలలో సినిమాలమూలముగ విశేషంగా ద్రవ్యము కర్చుఅగుచున్నది. మునుపు యీలాటి కర్చులుండేవికావు. నేడు కుటుంబాలు కుటుంబాలుగా బండ్లుకట్టుకొని యీసినిమాలకై వచ్చుచున్నారు.

మునుపు ఎంతదూరమైనను సామాన్యరైతు కాలినడకన ప్రయాణం చేసేవాడు. నేడు మూడు నాల్గు మైళ్లకుకూడ బస్సులు ఎక్కవలసినదే. కష్టజీవులుకూడ కాలిప్రయాణాలకు స్వస్తిచెప్పి మోటారులు ఎక్కుచున్నారు.

జపానుసామానులు విరివిగా మనదేశానికి దిగుమతి కావడం మొదలు పెట్టినప్పటినుండి యేపల్లెలోచూచినా వీటిని అమ్మేవారే. మొగవారికి తెలియక ఆడవారు, పెద్దవారికి తెలియక పిల్లవారు వడ్లగింజలమ్మి యీసామానులను కొంటున్నారు. ఇదంతా రైతుయొక్క, పండించేవానియొక్క వూహాలోకిరాదు లెక్కపద్ద వ్రాసియుంటే.

ఎరువులు ! మయి... కూడా రైతులు పోగుచేసుకొనుచున్నారు. పశువుల ఎరువు ప్రాశస్త్యము గమనింపక ఎరువులకై ఎంతోధనమును అనవసరంగా కర్చుపెట్టుచున్నారు.

కాఫీ, టీ, లేనిగ్రామాలు నేడు అరుదు.

ఈవిధంగా మనుషులకైతేను జీవనంలోను నేటి రైతు జీవనం... మార్పు విశేషంగావుంది మునుపులేని దుబారాకర్చు నేడు ఎన్నో కలవు. పట్టణములకు దగ్గరగ్రామములు వుండుకొలది యీకర్చులు ఎక్కువగుచుండును.

లేనితోడు కోఆపరేటివు సొసైటీలు వచ్చినప్పటినుండి రైతులు మరీ అప్పులపాలైనారు, గ్రామాల్లో పార్టీలు ఎక్కువైనాయి.

రైతులు ముఖ్యంగా గమనించవలసిన విషయం ఒకటి కలదు. ఒకగ్రామంలో వుండేవారు ఒకరికొకరు వీలైనంతమటుకు సహాయం చేసుకోవాలి. జీవనాధారం కల్పించుకోవాలి. వడ్లు ఒక ఆమడదూరమైనా బండ్లలో వేసుకొనిపోయి మిషనులలో నేడు దంపించుకొనివచ్చుచున్నారు. ఇది మహాఘోరము. గ్రామాల్లో ఇందువలన అనేక కుటుంబాల జీవనం తీసివేయబడినటులవుతుంది పైగా మరలిబియ్యం ఆరోగ్యానికి భంగకరమైనదికూడాను. కాని యీవిషయం పల్లెటూరిరైతు నేడు గమనించడములేదు.

తనగ్రామంలో నేసే గుడ్డను కొనకుండా పట్టణానికిపోయి ఏవిదేశీగుడ్డనో కొంటున్నాడు.

ఈవిధంగా పల్లెటూరిలో ప్రతివృత్తి పడిపోతున్నది. ఒకరికొకరు సహకారం చేసుకోవడంలేదు. ప్రతివాడు తన జీవనాధారం పోయిందని ఏడుస్తున్నాడు.

కాన రైతు బాగుపడాలంటే గ్రామాలు సౌభాగ్యంగా వుండాలంటే రెండేమార్గాలు. ఒకటి రైతు ప్రతివమ్మడికి లెఖపెట్టి తన ఆదాయమెంతో కనుక్కొని, దానికి తగినట్టుగా తన కర్చులను తగ్గించుకోవాలి. రెండవది గ్రామంలో వుండే రైతులు వివిధవృత్తులవారు ఒకరికొకరు సహకారంచేసుకుంటూ వృత్తులు నశించిపోకుండా, జీవనాధారం తొలగిపోకుండా జాగ్రత్తగా చూచుకొనుచుండాలి. లేకపోయినచో ఎన్ని సభలుపెట్టినా, నాయకుల ఉపన్యాసాలు ఎన్ని వినినా లాభంలేదు. ఎన్ని రాజ్యాంగ సంస్కరణాలు ఇండియాకువచ్చినా గ్రామాలు బాగుపడజాలవు. గాన గ్రామములలో వుండు ప్రతివారును యీవిషయమును గమనించెదరని కోరుచున్నాను

—ఒక రైతు.

## మౌలానాహుసేన్‌గారు ఢిల్లీకిరాకూడదు.

జమీయత్ ఉలేమా హింద్ కార్యవర్గము సభ్యుడు మౌలానా హుస్సేన్ అహ్మద్ గారు ముస్లిములీగు పార్లమెంటరీ బోర్డు సభ్యులుగవుండిరి. వీరు 18 తేది స్వంత పనులమీద క్రొత్తఢిల్లీకి పోగా ఎమర్జన్సీచట్టముక్రింద ముందుగా స్థానిక ప్రభుత్వమువారి అజ్ఞపొందనిదే 6 నెలలవరకు ఢిల్లీలోనికి రాకూడదని చీఫ్‌కమీషనరుగారు నోటీసుయిచ్చిరి. ఈనోటీసుకు కారణం గతవారంలో ఫితేపూరి మశీదువద్ద జరిగిన ముస్లిము మహాసభలో కాంగ్రెసు చేరవలెనని ఉపన్యసించినందులకని అసోసియేటెడ్ ప్రెస్‌వారు తెలుపుచున్నారు.

## స్వర్ణవాహిని

గతవారమున బొంబాయినుండి యూరపు, అమెరికా ఖండములకు రు 46, 9౩, 248 లవిలువగల బంగారము ఎగుమతి అయెను. ఇంగ్లండు బంగారు ప్రమాణమును గ్రహించినది మొదలు రు 29857 లక్షలు విలువగల బంగారు విదేశాలకు యెగుమతి అయెను.

## నెల్లూరు కలెక్టరుగారికి యానాదిసంఘ సన్మానము

14-6-37 తేదిన నెల్లూరు జిల్లా కలెక్టరుగారగు మహమ్మద్ హుసయిన్ సాహెబులవారు జిల్లాసంఘ కార్యదర్శి వెన్నెలకంటి రాఘవయ్యగారి ఆహ్వానముపై స్టోనుహౌసుపేట యానాది సంఘమును సందర్శించి వారికి ఇండ్లస్థలములను ఏర్పాటుచేయుటకు మున్సిపల్ కమీషనరు తహసీలుదార్లు గార్లతో ఉదయగిరివారితోట అనే ప్రదేశాన్ని ఉదయం 9 గంటలకు తనిఖీచేసిరి రాఘవయ్యగారు జిల్లాసంఘముయొక్క స్టోనుహౌసుపేట సంఘముయొక్క కార్యనిర్వాహకులను పరిచయముచేసి జిల్లాయానాదులు వారి పనులను ప్రచారమును, సభలను, సుమారు రు 500 లు వారిలోనుండియే చందాలవల్ల వసూలు చేసుకొని కర్చుపెట్టుచు స్వయంకృషిపైననే ఆధారపడుచున్నారనియు 50 యానాది విద్యార్థులు ఈ పేటయందే చదువుచున్నారనియు, కాబూలీవారియొక్క వెంకటగిరి వడ్డీ కంపెనీల బాధనుండి తప్పించుకొనుచున్నారనియు, చాలమంది సి. టి. అక్టను తప్పించుకున్నారనియు, అచ్చటచేరిన కొందరు యానాదిబాలికలు హయ్యర్ గ్రేడు ట్రెయినింగుకు పరీక్షకు కూడ పోయినారనియు చెప్పిరి.

సగము గ్రాంటు ఇండ్లస్థలాలకు సర్కారువారు ఇచ్చి నాలుగవంతు అప్పుగా వారికిచ్చినయెడల మిగత కాలుభాగము యానాదులు ముందుగ వసూలు చేసి యియ్యగలరనియు రాఘవయ్యగారుచెప్పిరి.

కలెక్టరుగారు శ్రద్ధతో యానాదుల కష్టసుఖములను విచారించి వీలైనంతవరకు సహాయపడెదనని చెప్పిరి.

ఫోటో తీయబడెను.

(సం) వెలంపల్లి పెంచలు.
జిల్లా యానాదిసంఘ కార్యదర్శి.

## నెల్లూరు సబ్‌కోర్టులో

O. S. No 7/1936

Between:—

కొడ్ల వెంకట్రామణారెడ్డి:— వాది
వకీలు.

కొడ్ల వెంకటరెడ్డి వగైరా ప్రతివాదులు.

యీనెంబరున 67డో ప్రతివాది అయిన చింతా తిరుమలరెడ్డి కాలంచేసినందున అతనికొమారుడు అయిన కోర్టువారితాలూకా సంగము గ్రామకాపురస్థుడు చింతారాఘవరెడ్డిని సదరు 67డో ప్రతివాదికి వారసుగా అంగీకరించమని వాదితరఫున దాఖలు కాబడిన I. A. No 732/1936 కు పిటీషన్ కాపయిన సదరు చింతా రాఘవరెడ్డికి నోటీసుకుగాను కోర్టువారు తే 3—7—1937 దిన్ని యీనెంబరు దావాలో సదరు చింతా రాఘవరెడ్డిని 85 ప్రతివాదిగా చేర్చుటకుగాను సదరు చింతా రాఘవరెడ్డికి నోటీసు కు గాను తే 3—7—1937 దిన్ని వాయిదాలు వేయబడియున్నవి. గనుక యిందువిషయమై ఆక్షేపణగలవారు సదరు తే 3—7—1937 ది వుదయం 10 ఘంటలకు ఖుద్దునగాని లేక వకీలుద్వారాగాగాని కోర్టుకు హాజరయి వారలకుగల ఆక్షేపణలు కోర్టువారికి తెల్పుకోవలెన్నది. లేనియెడల సదరు చింతా రాఘవరెడ్డి పరోక్షములో పై విషయములు తీరుమానించబడునని యిందుమూలకముగా ప్రకటన చేయడమయినది.

నెల్లూరు } సి. మాలకొండయ్య,
23—6—37 } వాది-అడ్వకేటు.

ఏలూరు ఫిలిమ్స్ లిమిటెడ్
ఏలూరు.

దేశానికి అపూర్వాధిక్యాన్ని కల్గించగల

శ్రీనివాస కల్యాణము
లేక
వెంకటేశ్వర మహాత్మ్యము

అను పౌరాణికగాధ షూటింగు కలకత్తాలో త్వరలో ప్రారంభించబోవు చున్నారు.

కవి: తాండ్ర సుబ్రహ్మణ్యం

ఆక్టర్లు: ఆంధ్రలోకమంతటను ఆబాలగోపాలము ఎరిగిన ప్రఖ్యాతి నటీనటకులే!!

డైరెక్టరు: పి. పుల్లయ్య బి. ఏ.

# జమీన్ రైతు

## మేల్కొలుపు

బాలకవి మహాకాళి బలరామయ్యగారు

ఏలన్నిద్రించుచుంటివీలీల కర్మ
  కాగ్రణీ! లెమ్ము లెమ్మిక గతులదెలిచి
  గాంచు మాతృ(?)... గన్నులకఖర్వవీర
  పదిమి దారిద్ర్యమును నూల్పనట్టి చేల్పు
  యదియె స్వాతంత్ర్యమును నూస్పనట్టి వేటి
  యేల లాగిక లెమ్ము! యింకేటి నిదుర!
  పతితపావనచరిత! భారతకుమార

*

హాలిక! యొన్నిదినముల నెమరివింటు
  నయ్య యీకష్టముల నింక వాలముతోడ
  బలులకీడునకను దున్ని పతితమైన
  నీశరీరంబు భూమిపాల్జేసి పంట
  నెల్ల పోమములకు నిడి యిల్లమందు
  సంతసంబునమందువు సుంతయైన
  దుఃఖమొందక యిల్లాలు దుఃఖసాగ
  రమున మున్గినగాని యోరా! సుధాశ్య,
  నీపచాన మెన్నతరమె! వానీకుకైన

*

భూప్రజలకెల్ల నిడుదువు భోజనంబు
  పుష్కలంబుగ గతిలేదు భోజనంబు
  మెసవ......................
  ......నక్కటా! నీ గాత్రి మెపుడు మండు
  టెండలకు మంటగాడ్పుల నిండిపోదు
  నీదు రుధిరంబు ప్రవహించె స్వేదముగను
  యశ్రుధారలె నీకు వాహారమయ్యె
  నల సుకాలంబు గతియించె నక్కటా! జ
  మీనుదారులు పెట్టెడు మిక్కుటంపు
  కష్టముల నెల్లు భరియింతు కర్షకాగ్ర
  గణ్య......................
  ......యింకైన మేల్కొని కనుల దెఱచి
  కను మదే భూతకాంగ్రెసుజనని, యామె
  పాదరాజీవయుగళిని పరమభక్తి
  వాక్రమింపుము నీకష్టమంత మెందు
  హృదయగతవాంఛలెల్ల నీడేరు నిజము

---

నెల్లూరుజిల్లా కాంగ్రెసు కమిటీ
మీటింగు.

---

వాయిదాచేయబడిన పై సంఘ కార్యనిర్వాహక సమావేశము 27-6-37 తేది సాయంత్రం 4 ఘంటలకు నెల్లూరులో సమావేశమగును. సభ్యులందరు దయచేయ ప్రార్థితులు.

దువ్వూరు బలరామిరెడ్డి,
ప్రధాన కార్యదర్శి.

---

కాంగ్రెసు వర్కింగు కమిటీ
సమావేశము.

---

కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశం వార్ధాలో జూలై 6 తేదీన జరుగును.

---

## సోషలిజమంటే ఆస్తులు పంచిపెట్టనక్కరలేదు.

వ్యవసాయముకాని భూమిని
2 కోట్ల కుటుంబాలకు పంచిపెట్టవచ్చు.

వి. వి. గిరిగారు

సోషలిజం అన్నది సర్ కూర్మా వెంకటరెడ్డిగారు ప్రచారం చేస్తున్నట్లుగా సంఘంలో పెండ్లిండ్లు అక్కరలేదని, ఎవరి యిష్టమువచ్చినట్టు వారు తిరుగవచ్చునని, ఒకళ్లదబ్బు ఆస్తి యితరులకు పంచిపెట్టివెయ్యాలని చెప్పడంలేదు. ఇట్టి అసత్యవాక్యములు సర్ రెడ్డిగారి ముఖతా వినడం ఆయనకు సోషలిజంనందుండు అభిప్రాయము తెలియజెప్పుతూయుంది. కొందరు ఆస్తిని పంచిపెట్టవలెనని అంటారు. అదిన్నీ అక్కరలేదు. జమీందార్లు, ప్రొప్రయిటర్లు, ఎక్కువభూమి, ఆస్తులు లోగిళ్లు గలవారిని బలవంతంగా యిమ్మన అక్కరలేదు. ఇంతకు పూర్వము చెప్పిన గ్యారంటీలు చేసి ప్రజలకు సౌకర్యములుచేస్తే సోషలిజం దానంతట అదే వస్తుంది. జమీందార్లు వగైరాల సొత్తులు, ఆస్తులు వాటంతటవే తగ్గుతవి. జమీందార్లు ఈ జరుగుతూవున్న ఎలక్షనులంటి వానిలో ద్రోహము చేసుకొంటూంటే జమీనులు వాటంతట అవేతగ్గుతవి. ఇంగ్లండులో వేస్తున్న మాదిరిగా మరణపుపన్నులు వేస్తే సోషలిస్టులే అవుతారు. కాబట్టి ఆదెంగ అగత్యములేదు. సోషలిజము యితరదేశములలోకన్న యీదేశములో స్థిరపడుటకు అనువైన పరిస్థితులున్నవి. రెడ్డి నాయుడుగారు మంత్రిత్వమును వహించి యీవాడు కొత్తపట్నం ముక్కలును మూసివేయించినను, సోషలిస్టులను కొట్టించినను, ప్రజలను భయపెట్టుటకు అజ్ఞానపుమాటలు చెప్పినను యింక ఎన్నాళ్లు! శాసనసభలను సమావేశపరచేవరకు మాత్రమే! అదెంత! ఒకటి రెండు మాసములు.

ఈరోజున ఆస్తులు పంచిపెట్ట నక్కఱలేదు. దేశంలో 229 వేల చతురపు మైళ్లభూమి వ్యవసాయం కాకుండా వ్యవసాయంచేయదగిన భూమి ఉన్నది. ఈభూమి 2కోట్ల కుటుంబములకు పంచిపెట్టి వారిని ఉద్ధరింపవచ్చును. గవర్నమెంటు యీపని చేయరాదా!

బ్రిటిషుప్రభుత్వ మున్నంతకాలము ఆర్థిక స్వరాజ్యము నున్న. అది జరుగనేరదు. వారు ముందు తమదేశపు ప్రజల ఆర్థికాభివృద్ధి చూచుకుంటుండగా, యీదేశస్థులకు ఆర్థికరాజ్యము కల్గుట అసంభవము. అందువలన పూర్ణస్వరాజ్యము స్థాపింపబడవలెను.

---

### సియాసత్ పత్రిక ధరావతు ప్రభుత్వము స్వాధీనపెట్టుకొనుట

---

పంజాబు ప్రభుత్వమును ఆక్షేపించుచు, ప్రధానమంత్రి సర్ సికందర్ హయాట్ ఖాన్ గారిపై నేరములను ఆరోపించుచు సియాసత్ అనుపత్రిక వ్యాసములను ప్రకటించినందులకు పత్రిక చెల్లించిన రు4000 ధరావతును ప్రభుత్వము వారు స్వాధీనపరచుకొనిరి.

---

## విద్యావిషయంలో ప్రభుత్వ ఉదాసీనత.

మానవుని జన్మసత్వములలో ముఖ్యమైనటువంటి విద్యవిషయములోకూడా ప్రభుత్వము తగినంత శ్రద్ధవహింపకున్నది. ప్రభుత్వఆదాయము ఒకరూప్యములో అయిదుపైసలుమాత్రము విద్యకు కర్చగుచున్నది. మనరాజధాని సంగతి విచారింతము. ఇచ్చట విద్యావ్యాప్తికొరకు ప్రతిసంవత్సరము రెండుకోట్లరూప్యములు కర్చుచేయుచున్నారు. ఇప్పటికి చదువుకచ్చినవారిసంఖ్య 100 కి 8. అంధస్త్రీలు 1. భారతదేశ ప్రభుత్వము పాశ్చాత్యుల హస్తగతమైయున్న 300 సంవత్సరములలో విద్యావిషయమునందు ఇంతముందుకు పోగలిగితిమి. 100 కి 100 మంది విద్యావంతులు కావలెనన్న యింకెంతకాలము పట్టునో ఊహింపుడు. రష్యాదేశము చూడుడు. 15 సంవత్సరములవాడు అందు చదువుకొనినవారిసంఖ్య 100 కి 3. నేడన్ననో 100 కి 90 మంది. ఇంతత్వరితముగ విద్యావ్యాప్తి కొందుటకు కారణమేమి! రష్యాయొక్క ప్రజాస్వామిక ప్రభుత్వ కార్యదీక్షతయే అని నంద్యాలలో 20 తేదిన జరిగిన ఆంధ్రరాష్ట్ర మహిళాసభకు అధ్యక్షతవహించిన శ్రీమతి కొల్లా కనకవల్లి తాయారమ్మగారు తమ వుపన్యాసమందు తెలిపిరి.

---

## నెల్లూరు కాంగ్రెసు జూబిలి హవుసు కమిటీ

---

యింటిసామానులకని యిచ్చేటట్టు వాగ్దానము చేయబడియుండు 100-0-0 నూరురూపాయలతో కూడా 1671-0-0 లు చందావేయబడియున్నవి యింటిస్థలం రు 1500-0-0లు కరీదు. అందుకుగా 1126-0-0 లు వసూలుఅయినవి. సదరు మొత్తములోనుంచి ఒక జాయింటు సెక్రటరిగారు కంటింజెంటుచార్జిక్రింద 5-0-0 లున్నూ వసూలు ఖర్చులక్రింద కోశాధిపతి 25-0-0 లున్నూ ఖర్చుచేసినారు. ఖర్చు మొత్తము పోను 1096-0-0 లు మాత్రమే స్థలముగలవారికి యివ్వబడియున్నది. కొరత మొత్తము యింక వసూలు కానందున విక్రయందస్తవేజు వ్రాయబడలేదు. చందాదారులమాటలను బట్టి స్థలముకొనుగోలుకు పూనికొని

---

నందున్న బాకీయుండేవార్లవద్దనుండి వసూలుచేయుటకు ప్రయత్నము చేస్తూయున్నాము. వారి జవాబురానిదములోడనే లెఖలను ఆడిట్ చేసి పత్రికలలో ప్రచురింపబడును. ఆటుపిమ్మట కమిటీవారి సభ త్వరలోజరిపి బాకీదార్లమీద తేచర్యలు తీసుకోబడునో తీర్మానించబడును.

బి. అన్నాస్వామయ్యరు,
సంయుక్త కార్యదర్శి.

---

### ఉక్కుకంపెనీ పనివాండ్రసమ్మె.

అసన్ సాల్ లో భారత ఉక్కు కంపెనీకి చెందిన కుల్టి వర్క్ వర్కుషాపులోని పనివాండ్రు 12 వేలమంది సమ్మెకట్టిరి. సమ్మెకు కారణము కనుగొనుటకు బర్ద్వాన్ నుండి జిల్లామేజస్ట్రీటు వెళ్లెను.

---

## గమనించాలి!

మా దివ్యౌషధము సేవించి గుణము కాలేదని ప్రమాణపూర్తిగా నిరూపించువార్లకు పంపిన సైకము కండితముగా వాపస్ చేయబడును. ముందుగా 1-14-0 పంపువారలకు పీ కర్చులులేక పంపబడును. పంపనివారలకు కర్చులతోటి రు 3-4-0. వీ పి. చేసి పంపబడును. యీధరకు పత్రికలో ప్రకటించినతేది మొదలుకొని 19 దినములు వరకు పంపబడును. ఆటుపైగా మరల మా దివ్యామృతము కోరువారికి సీసా 1 కి రు. 6-0-0 ధరకు పంపబడును. వీటికి పథ్యములేదు.

## "మన్మద లీలామృతమ్"

20 దినములకు 40 పూటలకు సరిపోవునది సీసా 1 కి రు. 2-12-0 తపాలా ప్యాకింగు చార్జి రు. 0-8-0 శ్లో॥ "బలహీన్నేన పాలయేత్" దేహమునందువుకుకుగలిగి యింద్రియము నీటికంటె పల్చనై అతి శీఘ్రస్ఖలనము కాళ్లు, నడుము, శక్తిలేక నొప్పులు దేహము బలహీనమగుట సరము నకు శక్తిలేపనము లేకపోవుట యింద్రియము పటుత్వము దప్పివుండుట స్త్రీ సంభోగమునందు ఇచ్చలేక తనివితీరక వుండుట, మూత్రశాలమునందు యింద్రియము కారుట, అనేక చెడుకారణములచేత యింద్రియనష్టము, సంభోగమునందు ఆయాసము కలుగుట వీటినన్నిటిని పోగొట్టి యింద్రియమును గట్టిపరచి రతిదారుఢ్యము శక్తి, కామోద్రేకము, ఉత్సాహము, దేహకాంతి సింహబల్యమైన పరాక్రమము, నపుంసకత్వము తొలగించి పుంసత్వము నిచ్చును.

కే. వేణుగోపాలురాజ్,
మత్తేంమిట్ట, తడపోస్టు, నెల్లూరుజిల్లా.

---


అనేకాంగ్లాయుర్వేద డాక్టరులామోదించిన
వైద్యం పెంచల నారసింహుని
(రిజిష్టర్డు) చర్మరంజన్ (రిజిష్టర్డు)




ఇయ్యది ఒక్కపూతలో తామర, తీట, గజ్జి, ఎంగిలిపిడుము, కరపాకి, చెలిదిగుల్లలు, కాళ్లపగుళ్లు గుణమియ్యకున్న సొమ్మువాపసు.
చర్మరంజన్ డిపో (రిజిష్టర్డు)
ట్రంకురోడ్, నెల్లూరు.


Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk Nellore.